బంగారు, వెండి వస్తువులు, నగలు మీరు అమ్మకంచేసి గాని లేక కొనదలచిన గాని, నగరంలో ప్రత్యేకించి నమ్మకమైన షాపుకి వెళ్ళండి.
ఎల్. బజ్‌రంగ్ ప్రసాద్ & కో
జ్యూయలర్స్
గుల్జార్ హౌస్, కాలికమాన్ రోడ్, హైదరాబాద్
ఫోన్ నెం: 5907
ప్రో॥ ఎల్. బజ్‌రంగ్ ప్రసాద్ సంఘీ
(Jamsheed)

No. H 634 200835
4 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్రజనత

200835
Andhra Janatha
సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం
Hyderabad.

INFORMATION & PUBLIC RELATIONS, GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD. NEWS PAPER RECORDS FILE COPY

ప్రెసిడెంట్
వెజిటబుల్ హెరాయిల్, స్నో పౌల్కంపౌడర్
బాలామంచిది
-సావిత్రి-
RATHOD TRADING CO., MADRAS

సంపుటి 4 హైదరాబాద్, శనివారం 26-7-1958 సంచిక 31

"శిఖరాగ్ర" సభకు ముందుగా శాశ్వత ప్రతినిధుల సమావేశం

క్రుశ్చేవ్ లేఖకు సమాధానంగా ఐసెన్‌హోవర్ ప్రతి సూచన

తేదీ, పరతుల విషయమై అంగీకారం కుదిరితే సమావేశంలో పాల్గొనటానికి సిద్ధమేనట

సభలో పాల్గొనటానికి నెహ్రూ సంసిద్ధత

క్రుశ్చేవ్ రెండవ లేఖకు సమాధానం

లండన్, జూలై 25

శిఖరాగ్ర సమావేశాన్ని గురించి రష్యా ప్రధాని నికిటా క్రుశ్చేవ్ నిన్న వ్రాసిన లేఖకు ప్రధాని నెహ్రూ సమాధానం పంపినట్టు మాస్కో రేడియో నేడు ప్రకటించినది.

అలాటి సమావేశంలో పాల్గొనటానికి తాము సిద్ధమేనని, అందుకు నిమిత్తం న్యూయార్కుకు వెళ్ళవలసిందిగా ప్రధాని వ్రాసినట్టు రేడియో వెల్లడించినది.

కువైట్‌లో బ్రిటిష్ సేనలు దిగలేదట

కువైట్, జూలై 25

లెబనాన్, ఇరాక్‌ల మీదుగా వెళ్ళే వైమానికసర్వీసులు నిల్చిపోవటంతప్పితే వచ్చిమాసియా పరిస్థితి పరిభ్రాంతి సమృద్ధిగానూ లేకున్నకువైట్ ప్రాంతంపై ఏమీ పడలేదనే చెప్పాలి.

కొన్ని విదేశ వార్తా సంస్థలు ప్రచురించినట్టు ఇక్కడికి బ్రిటిష్ సేనలు ఏవీ రాలేదు. వ్యాపారం మామూలు ప్రకారం సాగుతున్నది. రాజకీయ ఉద్రిక్తత ఎక్కువగా కన్పించటం లేదు.

ఢిల్లీలో అమెరికన్ రాయబారి కార్యాలయం ముందు ప్రదర్శనలు

న్యూఢిల్లీ, జూలై 25

న్యూఢిల్లీలో ఈ రోజున సుమారు 500 మంది అమెరికన్ రాయబారి కార్యాలయం ముందు ప్రదర్శనలు జరిపారు. "వచ్చిమాసియాలో బ్రిటిష్ అమెరికన్ సామ్రాజ్యవాదుల అక్రమ చర్యల పట్ల నిరసనగా" ఈ ప్రదర్శనలు జరిగినవి.

లెబనాన్, జోర్డాన్ సమస్యలేకాక విస్తృత ప్రాతిపదికపై చర్చలు జరగాలని విజ్ఞప్తి

వాషింగ్‌టన్, జూలై 2

వచ్చిమాసియా సమస్యను పరిశీలించడానికి జరిగే శిఖరాగ్ర సమావేశం ఏ తేదీ నాడు, ఏయే పరతులపై జరగాలన్నది నిర్ణయించటానికి భద్రతా మండలిలోని శాశ్వత ప్రతినిధులు ముందుగా సమావేశం జరపాలని అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ రష్యా ప్రధాని శ్రీ నికిటా క్రుశ్చేవ్‌కు వ్రాసిన లేఖలో సూచించారు.

ఈ లేఖను రష్యారాయబారి శ్రీ మిఖేల్ మెన్షికోవ్‌కు విదేశాంగశాఖ వారు ఈరోజు జూలై 10-30 గంటల (భారతకాలమానం) కొద్దిసేపటిక్రితం అందజేశారు.

వైట్‌హౌస్ ప్రతినిధి జేమ్స్ హాగర్టీ ఈవిషయాన్ని పత్రికా విలేకరులకు వెల్లడించాడు

శిఖరాగ్ర సమావేశం జరగడానికి సంబంధించిన పరతులపై అందరికన్నా ఏకాభిప్రాయం కుదిరితే అలాటి సమావేశంలో ఐసెన్‌హోవర్ తప్పకుండా పాల్గొంటాడని వైట్‌హౌస్ సహాయ కార్యదర్శి శ్రీ జేమ్స్ హాగర్టీ అన్నాడు

శిఖరాగ్ర సమావేశం లెబనాన్, జోర్డాన్ సమస్యలను పరిశీలించడానికి మాత్రమే జరగకూడదని, అన్ని సమస్యలపై విస్తృతంగా చర్చ జరగాలని ఐసెన్‌హోవర్ తన లేఖలో సూచించాడు.

అయన ఇలా వ్రాశాడు:

'శాంతి, భద్రతలు అస్థిరంగా ఉండటానికి చాలా వరకు కారణం చిన్న దేశాలు అపాయకరమైన స్థితిలో ఉండటమేనని నా అభిప్రాయం. విశాలమైన ప్రాతిపదికపై మీరు ప్రతిపాదించే ప్రత్యేక సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నించాలనేదే ఆమెరికా అభిప్రాయం. మరో విధంగా చేపట్టబూనితే చరిత్ర గుణపాఠాలను చూడక కళ్ళు మూసుకొనటమే జరగగలదు'

బుధవారంనాడు తాము వ్రాసిన లేఖను క్రుశ్చేవ్ సరిగా అర్థంచేసుకోలేదని, దానికి మళ్ళీ మరొకసారి చదవాలనిపించటం ఐసెన్‌హోవర్ పేర్కొనటమైనది

(మిగత 4 వ పేజీలో)

ఈనాడు పూర్తి ప్రదర్శనం వ్యక్తి అరెస్టుకున్న ఇద్దరు అగ్రశ్రేణి అమెరికన్ రాయబారి ప్రధాని క్రుశ్చేవ్ (ఎడమవైపు) అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్

సైప్రస్‌లో సామూహిక అరెస్టులపట్ల నిరసన

నికోసియా, జూలై 25

17 సంవత్సరాల వయస్సుకల టర్కిష్ సైప్రియట్ పొరుడొకడు ఈ రోజు కాల్చి చంపివేయబడినాడు మరొకడు తీవ్రంగా గాయపరచబడ్డాడు. దీనితో ఈవెంలో ఈ ద్వీపంలో జరిగిన మతకలహాలలో మరణించినవారి సంఖ్య 72 అయింది.

శాంతి భద్రతల పరిరక్షణకు సైప్రస్‌లో కార్యక్రమాన్ని స్థంభింప జేస్తూ జారీ చేయబడిన ఆజ్ఞలు ఫోమాగుస్తాలో ఈ రోజు ఉదయంతో రద్దయినవి. ఇతర ప్రదేశాలలో ఇవి నిన్నటితో రద్దు చేయబడినవి. ఈ నిషేధాజ్ఞల్లో భాగంగా ఇరువైపుల వారు తమ ఆయుధాలను ప్రభుత్వానికి అప్పగించవలసి వస్తుంది. ఫోమాగుస్తాలో కార్యకర్తలు ఆయుధాలను ప్రభుత్వానికి అప్పగించటం ఆలస్యమైనట్టు తెలుస్తున్నది.

భారత సరిహద్దుపై తిరిగి పాకిస్తాన్ దళాలకాల్పులు

కరీంగంజ్, జూలై 25

కరీంగంజ్‌కు ఎదురుగా సరిహద్దుకు అవతల పాకిస్తాన్ వైపున ఉన్న సాయుధ పాక్ దళాలు నిన్న తిరిగి భారత దేశం వైపు కాల్పులు జరిపినవి వీరు రెండు రౌండ్లు కాల్చారు, ఒక గుండు కరీంగంజ్‌లో ఒక ఇంట్లో పడింది. ఈకాల్పులకు కారణం తెలియలేదు.

పరిశీలక దళంతో తెగతెంపులు

వార్తలు నిరాధారమైనవని లెబనాన్ ప్రభుత్వం ప్రకటన

బీరుట్, జూలై 25

లెబనాన్ ప్రభుత్వం ఐక్యరాజ్యసమితి పరిశీలక దళంతో సంబంధాలను తెంచుకున్నదన్న వార్తలను లెబనాన్ ప్రభుత్వం నేడు ఖండించినది.

ఈ వార్తలు నిరాధారమైనవని నేడొక అధికార ప్రకటనలో పేర్కొనబడినది.

సిబ్బంది నిర్లక్ష్యంవల్ల రైలుప్రమాదం

జూన్‌లో బొంబాయి సమీపంగా జరిగిన సంఘటనపై ఇన్‌స్పెక్టరీ నివేదిక

న్యూఢిల్లీ, జూలై 25

సెంట్రల్ రైల్వేలోని ముంబ్రా-దివా స్టేషన్లమధ్య జూన్ 24 వ తేదిన రెండు రైళ్ళు ఢీకొన్న ప్రమాదం సంభవించటానికి రైల్వే సిబ్బంది కారణమని ప్రభుత్వ రైల్వే ఇన్‌స్పెక్టర్ విచారణవల్ల తెలిసినది.

విచారణ జరిపిన రైల్వే ఇన్‌స్పెక్టరు తన ప్రాథమిక నివేదికను రైల్వే బోర్డుకు పంపవలసినదని ప్రభుత్వ ప్రతికా ప్రకటనవల్ల తెలుస్తున్నది.

ప్రభుత్వ సిబ్బంది నిర్లక్ష్యంవల్ల ప్రమాదం సంభవించినదని ఇన్‌స్పెక్టరు తన నివేదికలో పేర్కొన్నాడు. ముంబ్రా రైలుప్రమాదంలో అయిదుగురు మరణించారు, 81 మంది గాయపడ్డారు.

నగరంలో నీటిసరఫరా అభివృద్ధికి కేంద్ర రుణం

కోటి రూపాయలు ఇచ్చే అవకాశం

హైదరాబాదు, జూలై 25

హైదరాబాదు నగరంలో నీటి సరఫరా సౌకర్యాలను అభివృద్ధి పరచడానికిగాను భారత ప్రభుత్వం కోటి రూపాయల ఋణ సహాయ మివ్వగలదని తెలుస్తున్నది.

ఇటీవల హైదరాబాదు నగరం జనాభా చాలా పెరిగిపోయినందున శుద్ధమైన నీటి అవసరం కూడా చాలా పెరిగి పోయినది. ప్రస్తుత నీటి సరఫరా ఏర్పాట్లు వాల్గులతుల జనాభాకు సరిపోవునట్లు స్థిరపరచబడినవి. కాని జనాభా క్రమంగా పెరిగిపోయినది మరొక రెండుశతాబ్దాలలో నగరం జనాభా 20 లక్షలవరకు పెరగవచ్చునని అంచనా వేయబడినది.

ప్రస్తుతం నగరానికి నీరు సరఫరా చేస్తున్న ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ చెరువులు నగరానికి అవసరాలకంతకీరును సరఫరా చేయజాలవని తెలుస్తున్నది. అందుకనిచెప్పి ఇక్కడికి సుమారు 85 మైళ్ళదూరంనుంచి ప్రవహిస్తున్న మంజీరానదినుంచికూడా నీరు తీసుకొని రావడానికి నిశ్చయించబడినది, ఆస్మాన్‌గఢ్ వద్ద ఒక నూతన జలాశయంకూడా నిర్మించబడుతున్నది.

భారత టెక్నాలజీ ఇనిస్టిట్యూట్‌కు ప్రారంభోత్సవం

బొంబాయి, జూలై 25

కేంద్ర ప్రభుత్వం నెలకొల్పదలచిన సాంకేతిక సంస్థలలో రెండవది అయిన భారత టెక్నాలజీ ఇనిస్టిట్యూట్‌కు కేంద్ర శాస్త్ర పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ నేడు ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

కేంద్ర ప్రభుత్వం స్థాపించ దలచిన టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌లలో మొదటిది 1951 లో ఖరగ్‌పూర్‌లో నెలకొల్పబడినది. మూడవ ఇన్‌స్టిట్యూట్ మద్రాసులోను, నాల్గవది కాన్పూర్‌లోను నెలకొల్పబడగలవు.

నేడు ప్రారంభోత్సవం జరిగిన ఇనిస్టిట్యూట్ విశేషం ఏమిటంటే ప్రపంచ వైజ్ఞానిక సంస్థ తరపున ఈ ఇనిస్టిట్యూట్ నిర్వహణలో తోడ్పడటానికి రష్యన్ నిపుణులు నియమింపబడ్డారు. ఇంతే గాక, ఈ ఇనిస్టిట్యూట్‌లో నెలకొల్పబడనున్న ప్రత్యేక లాబరేటరీలకు గాను రష్యా సాధన సామగ్రిని అందజేస్తున్నది.

ప్రస్తుతం ఈ ఇనిస్టిట్యూట్ తాత్కాలికంగా ఒకభవనంలో నెలకొల్పబడింది. దీనికి త్వరలో ఇక్కడకు 20 మైళ్ళ దూరంలో ఉన్న పోవై వద్ద శాశ్వత భవనాలు నిర్మించటం జరుగుతుంది.

ఈ ఇనిస్టిట్యూట్ మొట్ట మొదట 100 మంది విద్యార్థులతో ప్రారంభమౌతున్నది.

ఈ సందర్భంలో మాట్లాడుతూ, ఉన్నత విద్యా పరిశోధన జరపటానికి ఇతర ఆసియా, ఆఫ్రికా దేశాల విద్యార్థులకు కూడా అవకాశం ఇవ్వటానికి ఇండియా సిద్ధంగా ఉన్నదని శ్రీ హుమయూన్ కబీర్ అన్నారు.

అరబ్ రిపబ్లిక్‌లో జోర్డాన్‌ను చేర్చి వేయటం ఉత్తమం

"మాంచస్టర్ గార్డియన్" అభిప్రాయం

మాంచస్టర్, జూలై 25

జోర్డాన్ ఒక ప్రత్యేక రాజ్యంగా అంతరించటం ఒక్కటే జోర్డాన్ సమస్యకు ఉత్తమ పరిష్కార మార్గమని బ్రిటిష్ పత్రిక "మాంచస్టర్ గార్డియన్" నేడు ఒక సంపాదకీయంలో ఉద్ఘాటించినది.

ఎప్పటికైనా జోర్డాన్‌ను అరబ్ రిపబ్లిక్‌లో కలిపి వేయక తప్పదని "లిబరల్" పత్రికగా గొప్ప పేరు తెచ్చుకొన్న "గార్డియన్" అభిప్రాయపడినది.

"గార్డియన్" తన సంపాదకీయంలో ఇంకా ఈ విధంగా పేర్కొన్నది: "అనేక కారణాలవల్ల-కొన్ని పురాతనమైనవి. కొన్ని చెడ్డవి- ఇటువంటి తీవ్ర సమస్యకు ఇంత సులభమైన పరిష్కార మార్గం ఉన్నందుకు బ్రిటన్ సంతోషించకపోవటం ఎంతైనా శోచనీయం.

"మనం (బ్రిటన్) జోర్డాన్ స్వాతంత్ర్యాన్ని కాపాడటమే మన తక్షణ లక్ష్యంగా పెట్టుకొన్నట్లయితే, ఆ లక్ష్యాన్ని ఆయుధ బలంతోనే సాధించవలసి ఉంటుంది.

"స్థానిక ప్రజలలో అధిక సంఖ్యాకుల అభిమతాన్ని అణచి వేయాలన్న ఉద్దేశ్యంతో పంపబడినట్టుగా భావింపబడే సైనికదళాలను పంపటానికి కూడా ఖర్చు భరించటంమాట ఇటుంచి-ఐక్యరాజ్యసమితి సమ్మతించే అవకాశం లేదు కనుక, ఈ ఆయుధ బలాన్ని మనమే అందజేయవలసి ఉంటుంది.

"జోర్డాన్‌లో రాజ్యాంగబద్ధమైన రాజరికం రూపొందగలదని పెద్దగా అరిచటం శుద్ధ భ్రమ. గతసారి జరిగిన ఎన్నికలు రద్దుచేసినట్టుగా, ప్రజాస్వామ్యం ఎంత అభివృద్ధి చెందగా, రాజరికం అంతగా బలహీనమైపోతుంది. పార్లమెంటు మంచి అనేక మందిని వెళ్ళగొట్టడం వల్లనే హుసేన్ రాజు తన అధికారాన్ని నిలబెట్టుకోగలిగాడు.

"జోర్డాన్ ఒక స్వతంత్ర రాజ్యంగా అంతరించటం వలన జోర్డాన్ సమస్యకు వేరే మరొక శాశ్వత పరిష్కార మార్గం లేదు. జోర్డాన్ ప్రజలలో హెచ్చుమంది కోరుతున్నది ఇదేనని చిన పద్ధతివల్ల ఈ ఇబ్బందులు తొలగిపోగలవని తానుఅభిస్తున్నానని కంట్రోలర్ తమలేఖలో పేర్కొన్నారట.

బొరంగాబాద్‌లో ప్రాథమిక పాఠశాలల మూసివేత

మెదడువాపు జ్వరం వ్యాపించిన కారణంగా

బొరంగాబాద్, జూలై 25

మెదడు వాపువ్యాధి వ్యాపించినదని ప్రకటింపబడినందు వల్ల బొరంగాబాద్‌లో నేటి నుంచి పన్నెండు రోజులవరకు ప్రాథమిక పాఠశాలలన్నీ మూసివేయబడినవి.

ముందు జాగ్రత్త చర్యగా, పన్నెండేళ్ళ లోపు పిల్లలెవ్వరు సినిమాలకు వెళ్ళరాదని నిషేధాజ్ఞలు జారీ చేయబడినవి.

పాట్నాలో మెదడువాపు వ్యాధి వల్ల 32 మంది మరణం

పాట్నా, జూలై 25

జూన్ నెలారంభం నుంచి ఈ నాటివరకు పాట్నాలోని శిశువుల ఆస్పత్రిలో 65 మంది మెదడు వాపు రోగులు చేర్చుకోబడినారు. వీరిలో నుంచి 32 మంది చనిపోయారు. మెదడు వాపు రోగుల చికిత్స కోసం ఈ ఆస్పత్రిలో ఒక ప్రత్యేక వార్డు ఏర్పాటు చేయబడింది.

కాశ్మీర్ కుట్రకేసు విచారణ

ఇకనుంచి జమ్మూలో జరగాలని మేజిస్ట్రేట్ ఉత్తర్వు

శ్రీనగర్, జూలై 25

ఘటనేరం మెయిలర్ మీర్జా అఫ్జల్ బేగ్ ప్రభృతుల విచారణ శ్రీనగర్‌లో కాక ఇకనుంచి జమ్మూలో జరగాలని స్పెషల్ మేజిస్ట్రేట్ శ్రీ ఎన్. కె. పాక్ ఉత్తరువులను జారీ చేశారు. లైబ్రరీ సౌకర్యాలు లేనందున ప్రస్తుత స్థానాన్ని శ్రీనగర్ నుంచి మార్చాలని నిందితులు పెట్టుకొన్న దరఖాస్తుపై మేజిస్ట్రేట్ పై ఉత్తర్వులను జారీచేశారు.

హైదరాబాద్, జూలై 25

అఖిల భారత రాజు ఫ్యూడల్ ఫుట్‌బాల్ టోర్నమెంటు త్వరలో యోషాయిమాలు స్టేడియంలో ప్రారంభమవుతుంది.

బొంబాయిలో 7 లక్షల మంది కార్మికుల సమ్మె

బొంబాయి, జూలై 25

"బొంబాయి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేకవిధానం" పట్ల అసమ్మతిని ప్రదర్శించడానికి ఒక రోజు సమ్మెజరపాలన్న వామపక్ష కార్మికసంఘాల ఆదేశాన్ని పురస్కరించుకొని బొంబాయి నగరంలోను శివార్లలోను పనిచేసే 7 లక్షలమంది కార్మికులు ఈరోజున సమ్మెచేశారు.

బట్టల మిల్లులు ఈ రోజున పని చేయలేదు. బస్సులు, ట్రాములు నడవలేదు. వ్యాపారులలోను, వ్యాపార సంస్థలలోను పని సక్రమంగా సాగలేదు. నగరంలో చెత్త చెదారం ఎక్కడి దక్కడే పడి ఉన్నది. ఈ సమ్మె గత 110 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రిమియర్ ఆటో మోబైల్స్ ఉద్యోగులు 5000 మంది పట్ల సానుభూతి సూచకంగా జరిగినది. సమ్మెకు సంయుక్త కార్మికసంఘచర్యా కమిటీ నాయకత్వం వహించినది.

బొంబాయి రేవులో కూడా పని సాగలేదు. రేవు కార్మికులు కూడా సమ్మెలో చేరారు. రెండు సబర్బన్ రైల్వేలు మాత్రం యథాప్రకారం పని చేసినవి.

అత్యవసర పరిస్థితి ఏర్పడితే ఎదుర్కొనటానికి గాను పోలీసు సిబ్బందంతా, అంటే 9 వేల మంది కాన్‌స్టేబుళ్ళు, మూడు వేలమంది అధికారులు, మరో మూడు వేలమంది రిజర్వ్ పోలీసులు, నగరంలో అనేక ప్రాంతాలలో డ్యూటీపై నిల్చున్నారు. అయితే ఎక్కడో ఒకటిరెండు చోట్ల రాళ్ళు రువ్వటం లాటి సంఘటనలు జరిగినప్పటికీ మొత్తం మీద ఈ రోజు ప్రశాంతంగానే గడిచిపోయినది.

ముఖ్యమంత్రి శ్రీ వై. బి. ఛవాన్ (ఆయన హోం మంత్రికూడా) అక్షపై పోలీస్ వారెవ్వరూ మారణాయుధాలను ధరించలేదు, లాఠీలు మాత్రమే తెచ్చుకున్నారు.

సమ్మెదారుల ఊరేగింపు సచివాలయానికి వెళ్ళగలదని కార్మిక సంఘ నాయకులు ప్రకటించియున్నందున సచివాలయం వద్ద, ఆటుపైపురకు వెళ్ళే అన్ని దారులపైన గట్టికాపలా ఉంచబడింది.

వేర్వేరు ఊరేగింపులో వచ్చినఐదు వేలమంది కార్మికులను పోలీసులు సచివాలయానికి మైలుదూరంలో ఓవల్ మైదానంవద్ద అపివేశారు. వీరు సచివాలయంవద్దకు వెళ్ళాలనే ఉద్దేశంతో వచ్చారు. కాని వారినాయకులు శ్రీ ఎస్. ఎమ్. జోషి, శ్రీ ఎస్. ఎ. డాంగే వారికోరికలను అధికారుల ముందు పెడతామని హామీ ఇచ్చిన తర్వాత వెళ్ళిపోయారు.

కార్మికమంత్రి శ్రీ శాంతిలాల్ షా నగరంలో లేదుగనక శ్రీ జోషి, శ్రీ డాంగే గారల ప్రతినిధివర్గం ముఖ్యమంత్రి శ్రీ ఛవాన్‌ను కలుసుకొన్నది.

కొన్నిచోట్ల కార్మికులు విశ్వాసపాత్రులైన కార్మికులపై రాళ్ళు రువ్వారు. పోలీసులు జోక్యం కలుగజేసుకొని పరిస్థితిని అదుపులోపెట్టారు. ఈ సందర్భంలో రెండుసార్లు స్వల్పంగా బెత్తంఛార్జీ చేయటం జరిగినది. 81 మంది అరెస్టు చేయబడినారట. ముగ్గురు వ్యక్తులు గాయపడినారు.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, జూన్ 25	
ఆరంభ ధర	36 57
ముగింపు ధర	36.42

చిన్నపత్రికలకు చౌకగా న్యూస్ ప్రింట్

లైసెన్సులకు బదులు కొత్తపద్ధతి అమలు

విజయవాడ, జూలై 25

న్యూస్‌ప్రింట్ దిగుమతులకు లైసెన్సులు ఇవ్వటానికిబదులు ఇకముందు ప్రభుత్వం దిగుమతి చేసిఉంచిన నరుసును వినియోగించి చిన్నపత్రికల అవసరాలను తీర్చటానికి కేంద్రప్రభుత్వం నిర్ణయించినది.

విజయవాడ పత్రికా సంపాదకుల సంఘం అధ్యక్షుడు శ్రీ తుర్లపాటి వెంకట కుటుంబరావుగారికి వ్రాసిన ఒకలేఖలో ఎగుమతులు, దిగుమతుల కంట్రోలర్ పై విషయాన్ని వెల్లడించారు

చిన్నపత్రికలు న్యూస్‌ప్రింటరు దిగుమతి చేసుకోవటంకంటే తగినంత పెట్టుబడి దగ్గర నున్న సరుకుమీద ఆధారపడవచ్చునని, తద్వారపున విశేషాలు మంచి న్యూస్‌ప్రింట్ తెప్పించిన దిగుమతిదారులు చాలు పెచ్చుదరలు పట్టించవచ్చునని వస్తున్నదని, కేంద్ర ప్రభుత్వం ఇకముందు అనుసరించ దల్చిన పద్ధతివల్ల ఈ ఇబ్బందులు తొలగిపోగలవని తానుఅభిస్తున్నానని కంట్రోలర్ తమలేఖలో పేర్కొన్నారట.

సిరియా భూభాగంపై రెండు విమానాలకూల్చివేత

కైరో, జూలై 24

సిరియా భూభాగంపై విహరిస్తున్న రెండు అజ్ఞాత జెట్ విమానాలలో ఒకదానిని సిరియన్ సైనికులు కూల్చివేశారు.

ఈ విషయాన్ని సిరియన్ ప్రకటించినదని మధ్య ప్రాచ్య వార్తా సంస్థ వెల్లడించినది.

జెట్ విమానాలపై సిరియన్ సైనికులు విమాన విధ్వంసక శతఘ్నులను ప్రయోగించారని, ఒక విమానం లెబనాన్ భూభాగంలో కూలిపోయినదని కూడా సిరియన్ సైన్యం ప్రకటించినదట.

ఇరాక్ ప్రభుత్వానికి సిలోన్ పరిగణన

కొలంబో, జూలై 25

సిలోన్ ప్రభుత్వం సూత్ర ఇరాక్ ప్రభుత్వాన్ని గుర్తించినట్టు ఈ రోజున ప్రకటించినది

ఈ గుర్తింపు నేటినుండి అమలులోకి వస్తుంది. సిలోన్‌కు ఇరాక్‌తో ఇంతకు పూర్వం దౌత్యసంబంధాలు లేనందున గుర్తింపులో ఇంత ఆలస్యం జరిగింది.

పాక్ ప్రభుత్వం ఇంకా ఆలోచిస్తున్నదట

కరాచీ, జూలై 25

ఇరాక్ రిపబ్లిక్‌నుగుర్తించే విషయమై పాకిస్తాన్ ప్రభుత్వం "తీవ్రంగా ఆలోచిస్తున్నదని" పాకిస్తాన్ ప్రధాన మంత్రి శ్రీ మాలిక్ ఫిరోజ్‌ఖాన్ నూన్ నేడిక్కడ అన్నారు.

నిర్ణయం గైకొనగలమని శ్రీ నూన్ అన్నాడు. అయితే, తనను గుర్తించవలసిందిగా కోరుతూ ఇరాక్ నూతన ప్రభుత్వం ఇంతవరకు పాకిస్తాన్ ప్రభుత్వాన్ని అభ్యర్థించలేదని ఆయన అన్నారు.

నగరానికి స్వరణ్‌సింగ్ ఆగమనం

నేడే కొత్తగూడెం ప్రయాణం

హైదరాబాద్, జూలై 25

కేంద్ర ఉక్కు, ఇంధన, విద్యుచ్ఛక్తి మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ నేడు విమానంలో హైదరాబాద్ వచ్చారు.

సర్దార్ స్వరణ్‌సింగ్ రేపు ఉదయం కొత్తగూడెం బయలుదేరి వెడతారు. సింగరేణి బొగ్గుగనుల అభివృద్ధికి గాను ఋణసహాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థనను పురస్కరించుకొని ఆయన కొత్తగూడెం వెడుతున్నారు.

శ్రీ స్వరణ్ సింగ్‌తో రాష్ట్ర ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజుగారు కూడా వెడతారు.

విళంబి నామ సంవత్సరం
శనివారం, జూలై 26 1958
అధిక శ్రావణశుద్ధ ఏకాదశి
ఏకాదశి తె॥ 1-48
అశ్విని నక్ష॥ 5-15
వర్జ్యం రా॥ 10 26 మె॥ 11 58

ఆంధ్రజనత

టెలిఫోన్ నంబర్లు
సంపాదకవర్గం 4008
మేనేజ్‌మెంట్ 4030
శనివారం, జూలై 26 1958

మైనారిటీ వర్గాలు

ఉర్దూ పట్ల విచక్షణ చూపబడదని, తెలుగుతోపాటు ఉర్దూ భాషకు సమాన హోదా ఉండగలదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారు ప్రకటించటం ముదావహం.

పోలీసు చర్యవరకు హైదరాబాద్ రాష్ట్రంలో ఉర్దూ రాజ భాషగా ఉండటంవల్ల తెలంగాణా బస్తీ ప్రాంతాలలో ఉర్దూ మాట్లాడే వారి జనాభా హెచ్చుగా ఉండటం తటస్థించినది. ఉర్దూ పట్ల విచక్షణ చూపబడినట్లయితే, కేవలం మహమ్మదీయులే గాక, హిందువులు కూడా కష్టనష్టాలకు గురి కావలసి వస్తుంది. ఉర్దూ కూడా జాతీయ భాషలలో ఒకటి అని, ఉర్దూ హెచ్చుగా మాట్లాడే ప్రాంతాలలో ఆ భాష మాట్లాడేవారి నిమిత్తం కొన్ని ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కేంద్ర ప్రభుత్వ హోంశాఖ కొంతకాలంక్రితం ఒక ప్రకటనను జారీ చేసిన విషయం ఎల్లరకు విదితమే. ఆంధ్రప్రదేశ్‌లో కనీసం ఇంటనగరాలలో ఉర్దూలో విద్యాబోధనకు, ఉర్దూలో పిటిషన్లు మొదలైనవాటిని దాఖలు చేసుకొనటానికి తగిన ఏర్పాట్లు చేయవలసి ఉన్నది. ఉన్నత విద్యాస్థాయిలో బోధనా భాష ఇంగ్లీషు కనుక, ఉర్దూలో విద్యాభ్యాసం చేసినవారిపట్ల విచక్షణ చూపరాదని వేరే చెప్పనవసరంలేదు. ఈ సందర్భంలో మరొక విషయాన్ని కూడా పేర్కొనటం అవసరమని మేము భావిస్తున్నాం. ఇక్కడే పుట్టి, ఇక్కడే పెరిగిన మైనారిటీ భాషా వర్గాల వారు, హైదరాబాద్ లోను, తెలంగాణా జిల్లాలలోను అనేకమంది ఉన్నారు. వారి మాతృభాష తెలుగు కాదనే కారణంపై కాలేజీలలో వారికి ప్రవేశాన్ని నిరాకరించటం కూడా తగదు.

వృత్తి కళాశాలల సీట్ల విషయంలో ముల్కీలనదగిన వారందరికీ — వారి మాతృభాష ఏదైనప్పటికీ — సమానావకాశాలు కల్పించబడటం ధర్మం. ఈ విషయంలోఎద్యామంత్రి మైనారిటీ భాషా వర్గాలకుఎట్టి ఇబ్బంది కలగకుండా చూడగలరని ఆశిస్తున్నాం.

అయితే, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొన్నట్లయితే, మైనారిటీ వర్గాలు తెలుగులో కూడా ప్రావీణ్యం సంపాదించటం శ్రేయస్కరం అని చెప్పకతప్పదు. ముందు ముందు పరిపాలనా వ్యవహారాలకు ఎక్కువగా తెలుగు వాడబడటం సహజం. కొన్నికొన్ని సందర్భాలలో తెలుగు వ్రాయటం, చదవటం వచ్చి ఉండటం తప్పనిసరి కాగలదు. ముఖ్యంగా ఉద్యోగాల విషయంలో తెలుగు వచ్చి ఉండాలన్న షరతును విధించటం తప్పదు. ఉదాహరణకు స్థానికత్వం తరపున జిల్లాలలోపల్లి చారం సాగించటానికి నియమింపబడే ఉద్యోగులకు తెలుగు భాష తెలియకపోతే, వారు సమర్థవంతంగా వ్యవహరించలేరని ఊహించి చెప్పవలసిన పనిలేదు. అట్టి సందర్భాలలో తెలుగు భాష తెలిసి ఉండాలన్న షరతును విధించటాన్ని అన్య భాషల వారిపట్ల విచక్షణ చూపటంగా భావించటానికి వీలు లేదు. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్‌లో స్థిరపడదలచుకొన్న మైనారిటీ భాషా వర్గాల వారు గ్రహించటం అవసరం.

పత్రికా ప్రచురణ కర్తల సమావేశం

ఈనెల 30 వ తేదీన న్యూఢిల్లీలో ఏర్పాటు

న్యూఢిల్లీ, జూలై 24

అఖిలభారత పత్రికా ప్రచురణ కర్తల ప్రథమ సమావేశానికి పార్లమెంట్ సభ్యుడు పండిట్ హృదయనాథ్ కుంజ్రూ ఇక్కడజూలై 30 వ తేదీన ప్రారంభోత్సవం చేస్తారు.

భారత, పాశ్చాత్య పత్రికలసంఘం హాలులో సమావేశం జరుగుతుంది. సమాచారశాఖ మాజీమంత్రి శ్రీ ఆర్. ఆర్. దివాకర్ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. సమావేశం రెండురోజుల పాటు జరుగుతుంది. సమావేశంలో పాల్గొనటానికి వందమంది ప్రచురణ కర్తలకు పైగా అనుమతించారని సంఘం విడుదలచేసిన ప్రకటనలో పేర్కొనబడినది. ఆహ్వానితులలో 60 మంది ప్రచురణకర్తలకుపైగా సంఘం సభ్యులు కారనికూడా పై ప్రకటనలో పేర్కొనబడినది.

ఖాదీ, గ్రామోద్యోగ మహా విద్యాలయం

హైదరాబాద్, జూలై 24

సరోజినీదేవి ఆస్పత్రికి రెండు ఫర్లాంగులదూరంలోగల సైఫాబాద్‌లోగల ఖాదీ గ్రామోద్యోగ మహా విద్యాలయంలో ఖాదీ గ్రామీణ పరిశ్రమల విషయాలపై రాష్ట్ర ప్రభుత్వపు బ్లాక్ లెవల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లకు-పరిశ్రమలు-శిక్షణ యివ్వబడుతుంది. ప్రత్యేకంగా శిక్షణ యిచ్చుటకై యీ మహా విద్యాలయంలో అనేక గ్రామీణ పరిశ్రమలు నెలకొల్పబడినవి. దీనిగురించి పేర్కొన్న గ్రామీణ పరిశ్రమలలో తయారైన వికారుస్ సరుకులు విద్యాలయంలో విక్రయించబడును.

1. పంచదార బెల్లం, 2. గుడ్డలు సబ్బులు- 3 గానుగ నూనెలు - నువ్వుల, వేరుశనగ- 4, కుండలు, కూజాలు, పూలతొట్లు, పూల కుండలు వగైరా కుమ్మరి సామగ్రి.

పాఠ్యగ్రంథాలు

హైదరాబాదు, జూలై 24

హెచ్.యస్ సి. ఇంగ్లీషు నాన్ డిటైల్డ్ 'టామ్ బ్రౌన్స్ స్కూల్ డేస్' అనే పాఠ్యగ్రంథము ఒక ప్రకాశి వెలకు ఖైరతాబాదులో మిట్ కాంపౌండ్‌లోగల ప్రభుత్వ ప్రింటింగ్ మరియు స్టేషనరీ బ్యూరో మానేజరు వద్ద లభించ గలదని తెలంగాణాలోని విద్యార్థులు, విద్యా సంస్థల సమాచారము కొంతకు తెలియ జేయబడుతున్నది. అదే విధంగా 1959 సం పు 8 వ తరగతి పబ్లిక్ పరీక్ష తెలుగు పాఠ్యగ్రంథం రు. 0.75 ల వెలకుపైన పేర్కొన్న చోటనే లభించగలదని ఆంధ్ర ప్రాంత విద్యార్థులు, విద్యా సంస్థలు గమనించవలెను

మనియార్డరు ద్వారా లేదా బ్యాంక్ డ్రాఫ్టు ద్వారా, అమ్మకం వస్తు, పోస్టల్ ప్యాకింగ్ చార్జీలు సహా డబ్బు పంపిన యడల, యీ పాఠ్యగ్రంథాలు ప్రధానోపాధ్యాయులు ప్రధానోపాధ్యాయినులు, విద్యార్థి సహకార సంఘాల కార్యదర్శులు హైయర్ ఎలిమెంటరీ పాఠశాలల మేనేజర్లు, పాఠశాలల ప్రతి ఘలకూ పంపబడును.

హైదరాబాద్, జూలై 24

జలసౌధ సాగర్ చెరువు దాదాపు పూర్తిగా నిండింది. యింకా వర్షాలు పడితే దానిలో నీరు అలుగు మార్గం వెంబడి బైటికి ప్రవహించ వచ్చునని అధికారులు మూలంగా ప్రజలకు తెలియజేయడమైనది



అమెరికాలో ఒక సంవత్సరంపాటు పోస్ట్ గ్రాడ్యుయేటు విద్యాభ్యాసం పరిశోధనలు చేసే నిమిత్తం 21 మంది భారతీయ విద్యా వేత్తలు ఈ నెల ఒకటవ తేదీన బయలుదేరి వెళుతున్న సమయం తీసిన చిత్రం. (మధ్య వరసలో ఎడమ మూడోవ్యక్తి నుంచి) అమెరికన్ రాయబార కార్యాలయంలో కల్చరల్ ఎఫైర్స్ ఆఫీసర్ డాక్టరు ఏడియన్ ఓ. మోర్స్; ఇండియాలో అమెరికా ఎడ్యుకేషనల్ ఫౌండేషను శాలూకు డాక్టరు ఆలివ్ రెడ్డీ; బొంబాయిలో అమెరికన్ సమాచార కార్యాలయానికి చెందిన డాక్టర్ ఎన్. మార్షరీ ఎఫిమోలో.

ముజఫర్ పూర్ వద్ద పడవ ప్రమాదం

19 మంది దుర్మరణం

ముజఫర్ పూర్, జూలై 24

ముజఫర్ పూర్ జిల్లా, సర్దార్ ఘాటాలోని మథార్ ఘాట్ సమీపంగా బాగ్‌మతి నదిలో ప్రయాణం చేస్తున్న ఒక పడవ నేటి ఉదయం ప్రమాదానికి లోనైన ఫలితంగా 19 మంది ప్రయాణీకులు మరణించినట్లు తెలుస్తున్నది.

పడవలోని ప్రయాణీకులు 25 మందిలో ఆరుగురు మాత్రమే రక్షించబడ్డారు.

ముజఫర్ పూర్ సబ్ డివిజనల్ ఆఫీసర్, పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంట్‌గార్లు సమాచారం తెలిసిన వెంటనే ప్రమాద ప్రాంతానికి బయలుదేరారు.

పి. డి. ఎఫ్. నామరూపాలు లేకుండా పోయింది

శ్రీ సుందరయ్య వాదానికి కుర్షిద్ హసన్ సమాధానం

హైదరాబాద్, జూలై 24

కమ్యూనిస్టులు పి. డి. ఎఫ్. అనే పదాన్ని వాడుకొంటున్నందుకు రాష్ట్ర అసెంబ్లీ ప్రతిపక్ష వర్గ నాయకుడు శ్రీ శ్రీ సుందరయ్యగారు చెప్పిన కారణాలను ఇప్పుడు రద్దయిపోయిన డెమాక్రటిక్ పీపుల్స్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఖుర్షిద్ హసన్ తిరస్కరిస్తున్నాడు. పి. డి. ఎఫ్. ఇప్పుడు సజీవంగా లేదని ఆయన అన్నారు.

నిషేధిస్తూ సర్కార్లసమితి, కార్మిక కర్మాగార పథకం చాలాకాలం క్రిందటనే పి. డి. ఎఫ్‌ను పనిలో పోయినది కమ్యూనిస్టు పార్టీ తెలంగాణా కమిటీ స్వయంగా సూచనచేయగా కేరళ సభ్యులు డెమోక్రాటిక్ కాంగ్రెస్ పి. డి. ఎఫ్. నుంచి వేరుచేయబడినది. మిగిలిన పి.పి.పి. తన్నుదాను రద్దుచేసుకొన్నది, కనుక పి.డి. ఎఫ్. ఇప్పుడు సజీవంగా లేదు. నారు రూపాలు లేకుండా పోయింది. అని శ్రీ కుర్షిద్ హసన్ అంటున్నారు.

తన ప్రకటనను ముగిస్తూ శ్రీ హసన్ ఇంకా ఇలా అంటున్నారు, డి. పి. పి. పి. డి. ఎఫ్‌ను ఎందుకు వదలి పెట్టి వెళ్ళవలసి వచ్చిందో శ్రీ సుందరయ్యగారికి తెలిసే ఉన్నది. పి. డి. ఎఫ్. కమ్యూనిస్టు పార్టీ ప్రతికంగా ఉండింది. ఇప్పుడు గూడా అలాగే ఉన్నది. కనుక ఈ ప్రదర్శన శీర్షికను తమ చేతులలో ఎత్తుకొని తిప్పడానికి కమ్యూనిస్టుపార్టీకి హక్కు ఉన్నది. కాని ఇలా చేయడంలో కమ్యూనిస్టు పార్టీ లక్ష్యమేమో ప్రజలు తెలుసుకొంటారనడానికి ఎట్టి సందేహమూ లేదు."

సౌదీ అరేబియాచే ఇరాక్ రిపబ్లిక్ పరిగణన

కైరో, జూలై 24

ఇరాక్ రిపబ్లిక్ ప్రభుత్వాన్ని పరిగణించటానికి సౌదీ అరేబియా నిశ్చయించినదని బాగ్దాద్ రేడియో నేటి ఉదయం ప్రకటించినది.

"సోషలిస్టు వారం"

హైదరాబాద్, జూలై 24

సోషలిస్టు పార్టీ వచ్చే నెల 8వ తేదీ నుంచి 14వ తేదీ వరకు దేశమంతటా 'సోషలిస్టు వారం'' జరుపనున్నదని పార్టీ కేంద్ర కార్యాలయం నేడు ప్రకటించినది.

ఈ వారంలో పార్టీ శాఖలు పార్టీ కార్యకలాపాన్ని ప్రజల్లో ప్రచారం చేయటానికి గాను ఊరేగింపులు, సభలు జరుపు తాయట.

షాప్ గుమాస్తాల సెలవులు

ప్రభుత్వానికి శ్రీ వాసుదేవ్ విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 24

ఆంధ్రప్రదేశ్ షాప్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వాసుదేవ్‌గారు రాష్ట్ర ప్రభుత్వానికి ఈ క్రింది విజ్ఞప్తి చేస్తున్నారు:

1951 జూలై 7వ తేదీన, సోమవారం మొహర్రంపర్వ నాటి పండుగ సందర్భంలో హైదరాబాదు వర్తక గుమాస్తాల చట్టవిధాన రీత్యా జీతంతో సహా వర్తక గుమాస్తాలకు తెలంగాణా ప్రాంతమంతటా సెలవులభించుచువచ్చినది. హైదరాబాద్ వర్తక గుమాస్తా చట్టం 1951 విధాన నిబంధనముల ప్రకారం పండుగ సెలవులలో ఇది ఒకటి. చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించి వర్తకయజమానులపై ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

కానీ ఈ సారి అలా జరుగకుండా తెలంగాణా ప్రాంతములో ప్రకటించబడిన నగరాలలోనూ, జిల్లాలలోనూ, గ్రామాలలోనూ గుమాస్తాలకు సెలవులంభించేట్లు చర్యలు తీసుకోగలరని రాష్ట్ర ప్రభుత్వమునకు నివేదించుచున్నాము.

శ్రీ ప్రకాశ్ నాగార్జున సాగర్ ప్రాజెక్టు దర్శనం

హైదరాబాద్, జూలై 24

బొంబాయి గవర్నరు శ్రీ ప్రకాశ్ గారు నేడు నాగార్జున సాగర్ ప్రాజెక్టు స్థలాన్ని దర్శించారు. నాగార్జునసాగర్ కంట్రోలు బోర్డు అడ్మినిస్ట్రేటరు శ్రీ చక్రవర్తి, చీఫ్ ఇంజనీరు శ్రీ జఫరలీ గారలు వారితో ఉన్నారు.

ముఖ్య మంత్రి పర్యటన

హైదరాబాదు, జూలై 24

చిత్తూరు, కర్నూల్ జిల్లాలలో పర్యటించడానికి గాను ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నిన్న యిక్కడ నుంచి బయలుదేరి వెళ్ళారు. జూలై 30 వ తేదీన తిరుపతి మీదుగా వారు రాజధానికి తిరిగి వస్తారు.

సభాపతి పర్యటన

హైదరాబాద్, జూలై 24

ఆంధ్ర ప్రదేశ్ శాసన సభాపతి శ్రీ ఎ. కాళేశ్వరరావుగారు జూలై 26 వ తేదీ సా॥ 4 40 గంటలకు విజయవాడకు బయలుదేరారు. తిరిగి ఆగస్టు 1వ తేదీ ఉ॥ 6-25 గంటలకు వారు హైదరాబాద్ చేరారు.

హోం మంత్రి పర్యటన

హైదరాబాద్, జూలై 24

హోంశాఖా మాత్యులు శ్రీ కె. వి. రంగారెడ్డిగారు జూలై 27 వ తేదీ వరకు తీవెళ్ళ మకాంలో ఉంటారు. 28 వ తేదీ ఉదయం తిరిగి హైదరాబాద్ వస్తారు.

సహకార శాఖా మంత్రి పర్యటన

హైదరాబాద్, జూలై 24

సహకార శాఖా మాత్యులు శ్రీ మెహిరీ నవాజ్ జంగ్‌గారు ఆగస్టు 4వ తేదీ మధ్యాహ్నం 2-55 గంటలకు విమానంలో మదరాసుకు బయలుదేరారు. అక్కడనుండి కోయంబటూరు, కడప, బద్వేలు ప్రాంతాలు సందర్శించి తిరిగి ఆగస్టు 8 వ తేదీ సా॥ 3-30 గంటలకు హైదరాబాద్ వస్తారు.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి ప్రణాళికలు

రచన:
శ్రీ ఎమ్. హయాత్,
(కేంద్ర జలవిద్యుచ్ఛక్తి సంస్థ సభ్యుడు)

దేశంలో ఉన్న జల విద్యుచ్ఛక్తి వనరులలో నూరింట రెండు వంతుల భాగం మాత్రమే ఇప్పుడు వినియోగించబడుతోంది. దేశపు సమాజ సంపదలను అభివృద్ధి చేసి, సద్వినియోగ పరిచే నిమిత్తం భాక్రా, కోయ్‌నా, రిహాండు, కుందా, శరావతి ప్రాజెక్టులు అమలు జరుగుతున్నాయి. శరావతి ప్రాజెక్టు క్రింద నిర్మాణాల పనిదాదాపు రెండేళ్ళ క్రితమే ప్రారంభమయింది. ఆ ప్రాంతపు ప్రజలకు యీ ప్రాజెక్టువల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి. ఆ ప్రాజెక్టుకు యీ మధ్యనే లాంఛనంగా ప్రారంభోత్సవం జరిగింది.

ఏదైనా ఒక విద్యుచ్ఛక్తి ఉత్పాదన ప్రణాళికను గురించి పరిశీలించేటప్పుడు, ఆ ప్రాజెక్టు వల్ల ఉత్పత్తి కాగల విద్యుత్తును పూర్తిగా ఉపయోగించుకునేందుకు ఆ ప్రాంతాలలో అవకాశాలున్నాయా లేదా అన్న విషయాన్ని గురించి ఆలోచించడం ఇంతవరకూ జరుగుతూ ఉండేది. చాలా సందర్భాలలో విద్యుత్తు గిరాకీ లేదనే కారణం వల్ల ఆ ప్రాజెక్టు నిర్వహణను వాయిదా వేయడం జరిగేది. అయితే యీ మధ్య పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఇప్పుడు విద్యుత్తుకు ఎంతో గిరాకీ ఏర్పడింది. ఎన్ని విద్యుదుత్పాదన కేంద్రాలను నెలకొల్పినా, ఇంకా విద్యుత్తు చాలినంతగా ఉత్పత్తి కావడం లేదు. పైగా మన ముందు సమస్యను కూడా ఎదుర్కొనవలసి వస్తోంది. అది విదేశ ద్రవ్య మారకం సమస్య. విద్యుత్కేంద్రాలను నెలకొల్పేందుకు విదేశాల నుంచి యంత్ర సామగ్రులను దిగుమతి చేసుకోవలసి వస్తోంది. అందుకు ఎక్కువగా విశేషంగా విదేశ మారక ద్రవ్య మవసరమవుతోంది.

మన దేశంలోనే భోపాలు వద్ద భారీ విద్యుత్ యంత్ర సామగ్రి ఉత్పత్తి కర్మాగారం స్థాపించబడుతున్నా, ఆ కర్మాగారం ఉత్పత్తి మన దేశావసరాలకు పూర్తిగా సరిపోదు. అందుచేత విద్యుత్పత్తిని పెంపొందించేందుకు చేయబడుతున్న ప్రణాళికల నిర్వహణ మరికొంత కాలం వరకూ విదేశీ దిగుమతులపైనే ఆధారపడి ఉంటుంది ఈ పరిస్థితి దృష్ట్యా మనకు గల పరిమిత విదేశీ మారక ద్రవ్యాన్ని జాగ్రత్తగా, పొదుపుగానూ వినియోగించుకున్నప్పుడు అధిక ఫలితాలనిచ్చే ప్రణాళికలను అమలు జరపవలసి ఉంది

జలవిద్యుత్ సంపద

అందుచేత వచ్చే రెండుమూడు దశాబ్దాలలోనూ మన దేశంలోలభ్యమాగల జలవిద్యుత్ సంపదను తక్కువ ఖర్చుతోనే వినియోగించుకునేందుకు ప్రయత్నం జరగాలి. 1953 వ సంవత్సరంలో కేంద్రజల విద్యుచ్ఛక్తి సంస్థ దేశపు జల విద్యుత్ సంపదనుగురించి, దానిని వినియోగించుకునే విధానాలను గురించి పరిశీలనజరిపింది ఆ సర్వేలను జరిపేనిమిత్తం దేశాన్ని ఆరు మండలాలుగా విభజించారు వాటి వివరాలివి:

1. పశ్చిమదిశకు ప్రవహించే పడమటి కనుమలనదులు
2. తూర్పుదిక్కుకు ప్రవహించే దక్షిణ భారతనదులు
3. మధ్యభారత దేశంలో ప్రవహించే నదులు
4. గంగానది అరగాడి
5. బ్రహ్మపుత్రానది అరగాడి
6. భారతదేశంలోని సింధునది అరగాడి

పై ఆరుమండలాలకు సంబంధించిన ఇతర వివరాలనుకూడా నేకరించి ఆయా మండలాలలో అమలుజరపదగు ప్రణాళికలవల్ల ఉత్పత్తికాగల విద్యుత్తును అంచనావేశారు. మొదటి మండలంలో 2, పథకాలను అమలుజరపడం వల్ల 87 లక్షల కిలోవాట్ల విద్యుత్తూ, రెండవ మండలంలో 37 పథకాలను అమలుజరపడంవల్ల 68 లక్షల కిలోవాట్లవిద్యుత్తు, మూడవ మండలంలో 51 పథకాలను అమలుజరపడంవల్ల 189 లక్షల 80 వేల కిలోవాట్ల విద్యుత్తూ, నాల్గవ మండలంలో 86 పథకాలను అమలుజరపడంవల్ల 133 లక్షల 70 వేల కిలోవాట్లవిద్యుత్తూ ఉత్పత్తిఅవుతుందని వారు అంచనావేశారు.

ఈ ప్రాజెక్టులక్రింద విద్యుత్కేంద్రాలను స్థాపించేందుకు ఒక కిలోవాట్ ఉత్పత్తికి 800 రూ॥ ల నుంచి 1400 వరకూ ఖర్చుఅవుతుందనికూడా యీ సర్వేవల్ల తెలిసింది. మొత్తంమీదసగటు పెట్టుబడి వ్యయం ఒకకిలోవాట్ ఉత్పత్తికి వెయ్యి రూ. లు. అలాగే విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసేందుకు ఒక కిలోవాట్‌కు 0.12 అణాలనుంచి 0.2 అణాలవరకూ ఖర్చుఅవుతుందనికూడా ఇందుకు సంబంధించిన తాజా అంచనాలనుబట్టి తెలుస్తోంది.

400 మంది కేరళ విద్యార్థుల అరెస్టు

ట్రిచూర్, జూలై 24

ట్రిచూర్ సమీపంగా ఉన్న అండత్తోల్ కడవులో విద్యార్థి ప్రదర్శనలపై, మరికొందరికి మధ్యకోట్టాయం సంభవించిన ఫలితంగా నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.

గాయపడిన వ్యక్తులు వెంటనే హాస్పిటల్‌లో చేరబడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమించి గాయమైనది.

రాష్ట్రమంతటా జరుగుతున్న విద్యార్థి సదస్సులలో నేడు మరి నాలుగు వందమంది విద్యార్థులు అరెస్టుచేయబడ్డారు వీరిలో సగంమంది కాలికట్ జిల్లాలో అరెస్టు చేయబడ్డారు.

పాఠశాలలవద్ద, పోలీసు స్టేషన్లవద్ద, రవాణా బస్సులవద్ద విద్యార్థులు నేడు కూడా పికెటింగ్ చేశారు.

ఆలెప్పి విద్యార్థుల బోటుఛార్జీ తగ్గించుకు ప్రభుత్వం రద్దుచేసినందుకు ఈ ఉద్యమం ప్రారంభమైందని తెలుస్తున్నది.

ఆలెప్పి విద్యార్థుల ఆందోళనకు సానుభూతిగా ట్రివేండ్రం విద్యార్థులు అయిదుగురు సచివాలయంముందు బైఠాయించారు

విద్యార్థి కార్యాచరణముండలి సభ్యుడొకరు నిన్న అరెస్టు చేయబడిన మీదట, మిగతా సభ్యులు అజ్ఞాతవాసం చేస్తున్నట్లు తెలుస్తున్నది.

విద్యార్థుల పట్ల కేరళ కాంగ్రెస్ సానుభూతి

ఎర్నాకులం, జూలై 24

కేరళ రాష్ట్రంలోని విద్యార్థుల, కార్మికుల ఆందోళనల ఫలితంగా సంభవించిన విషమ పరిణామాలను గూర్చి కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి తెలియచేసే నిమిత్తం కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రతినిధివర్గ మొకటి త్వరలో ఢిల్లీకి బయలుదేరవచ్చునని ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జోసెఫ్ మథర్ నేడిక్కడ విలేకరులకు వెల్లడించారు.

విద్యార్థులు, కార్మికులు సాగిస్తున్న ఆందోళన దృష్ట్యా రాష్ట్ర పరిస్థితి నుగూర్చి నేడు, ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, శాసన సభలోని కాంగ్రెస్ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్న సమావేశం సమీక్షించినది.

రాష్ట్రంలో ఇటీవల సంభవించిన తీవ్ర పరిణామాల పట్ల ప్రభుత్వానికి ప్రదేశ్ కాంగ్రెస్ ఆక్షేపణ తెలియజేస్తుందని శ్రీ మథర్ వెల్లడించారు.

(మిగతా 4వ పేజీలో)

ముఖ్యమంత్రికి ప్రాజెక్టు పర్యవేక్షకుల విజ్ఞాపన పత్రం

హైదరాబాద్, జూలై 24

నాగార్జున సాగర్ ప్రాజెక్టు పర్యవేక్షకుల కోర్కెలను వివరించే విజ్ఞాపన పత్రమొకటి కంట్రోలు బోర్డు సమావేశం జరగబోయే సమయంలో ముఖ్యమంత్రికి సమర్పించబడిందని ప్రాజెక్టు మజ్దూర్ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ జి. వెంకటస్వామి, కార్యదర్శి శ్రీ బి. వెంకటరెడ్డిగారలు సమిష్టిగా ఒక ప్రకటన చేస్తూ తెలుపుతున్నారు. ఈ కోర్కెలు ఈ క్రింద విషయాలకు సంబంధించి ఉన్నవి. ప్రాజెక్టు పనివారిని 500 మందిని విమలనుంచి తొలగించడం ఆపుచేయడము. తొలగించబడిన వారికి ఉపకార వేతనాలు ఇవ్వడము ప్రమాదకరులను వెంటనే పరిష్కరించడము ప్రాజెక్టు అలవెన్సులను ఇవ్వడము, యూనియనును గుర్తించడమూ మొదలైనవి

ముఖ్యమంత్రి తాము చెప్పదల్చిన సావకాశంగానిని పనివారిని తొలగించకూడదు ఆపుతస్తామని వాగ్దానం చేశారని ఈ ఇద్దరు కార్మిక నాయకులు తెలిపారు. తక్కిన కోర్కెలను గూర్చి కంట్రోలుబోర్డు తగిన చర్యతీసుకుంటుందని ముఖ్య మంత్రి అన్నారు.

కేరళలో విద్యార్థులపై బాష్పవాయు ప్రయోగం

పోలీసులపైనా, బస్సులపైనాళ్ళ వర్షం

ట్రిచూర్, జూలై 24

పోలీసులపైనా, బస్సులపైనా రాళ్ళు రువ్విన విద్యార్థి ప్రదర్శకులపై పోలీసులు నేటి సాయంకాలం కొన్ని బారులు బాష్పవాయు తూటాలు పేల్చారు.

ప్రదర్శకులు చాలా కోపకారణమైన పనులు చేశారని, వారి చెదరగొట్టడానికి బలప్రయోగం తప్ప మరే మార్గం లేకపోయిందని పోలీసు అధికారులు అన్నారు.

మధ్యాహ్నం నుంచీ విద్యార్థులు, వారి ఆందోళనను అభిమానిస్తున్న ఇతరులూ ప్రభుత్వ రవాణా బస్సుల వద్ద, ఒకానొక ఆసామీ బస్సుల వద్ద పికటింగు సాగిస్తూ ఉండినారు. పోలీసులు రావడంవల్ల పరిస్థితి అంతగా మారలేదు ఉన్నత స్థానాలను ఆక్రమించుకొని ఉన్న విద్యార్థులు పోలీసులను చుట్టుముట్టి, చాలా మంది పోలీసు అధికారులను గాయపరిచారు.

పోలీసులు మొదట లాఠీలు ప్రయోగించి చూచారు. కాని అందువల్ల ప్రయోజనం కలగకపోవడంవల్ల బాష్పవాయువు ప్రయోగించవలసి వచ్చింది.

సాయంత్రం అయ్యేసరికి పరిస్థితి మరింత అధ్వాన్నమైనది. పోలీసు వారిపైనా, బస్సులపైనా నిరంతరంగా రాళ్ళ వర్షంకురుస్తూ ఉండెనని, బాష్పవాయువు ప్రయోగించవలసి వచ్చిందని పోలీసులు అన్నారు. బాష్పవాయు ప్రయోగంవల్ల కొందరు గాయపడినారని అధికార వార్తలు తెలుపుతున్నవి.

పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరును అడ్డగించి, అతడు తన విధి నెరవేర్చుకుండా చేసినందుకుగాను 4గురు కన్నడిగులను తీసుకోడమైనది. ఒక పెద్దజనసమూహం పోలీసులకు నాయకత్వం వహిస్తున్న సర్కిల్ ఇన్‌స్పెక్టరును చుట్టుముట్టినందుకుగాను ఒక బస్సును ప్రదర్శనకారులు ఆపివేశారు. ఆ బస్సు డ్రైవరు తన వ్యక్తిగత విడుదల చేయాలని కోరాడు. అరెస్టయిన నలుగురు ఈ జనసమూహంలోనివారే.

ఇరంజలకుడాలో ప్రదర్శకులు కమ్యూనిస్టు పార్టీ కార్యాలయమును ధ్వంసమొనర్చడానికి ప్రయత్నించారని అధికార వార్తల వలన తెలుస్తున్నది కార్యాలయంలోనికి వారు రాళ్ళు విసిరి పోలీసులు కాగానే అక్కడివారిళ్ళకడ వెళ్ళిపోయినారు. ఇరంజలకుడాలో జనసమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు లాఠీలు ప్రయోగించవలసి వచ్చినదని విశ్వస్త వర్గాలు తెలిపారు.

సాంకేతిక సంస్థ ముందు బెత్తాల ప్రయోగం

స్థానిక మహారాజా పెట్టిలో ఇన్‌స్టిట్యూట్ వద్ద సమావేశమైన పెద్దజనసమూహంపై నేటిఉదయంబెత్తాలు ప్రయోగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అరుగుతున్న విద్యార్థుల ఆందోళనను అణచివేయడానికిగాను ఇక్కడ పికటింగు జరిగింది.

ఇద్దరు ప్రదర్శకులను అక్కడినుంచి తీసుకుపోయినారు. వీరు పోలీసులపై రాళ్లుకువ్వారని అంటున్నారు వెళ్లిపోవాలని ఎన్నిసార్లు హెచ్చరిక చేసినా ఎవరు పోకపోవడంవల్ల పోలీసులు బెత్తాలు ప్రయోగించారు. ముగ్గురికి గాయాలు తగిలాయి. ఇద్దరు పోలీసులకు గాయాలు తగిలాయి వారంలో ఒకడికి కంటిమీద దెబ్బతగిలింది ఆతడ్ని ఆసుపత్రిలో చేర్చారు.

పట్టణంలోని కొన్ని ఇతర విద్యాసంస్థల యెదుట గూడా పికటింగ్ చేస్తున్న విద్యార్థులూ, బస్సులు వెళ్ళగోరిన విద్యార్థులకూ మధ్య సంఘర్షణ జరిగాయి. ఈ రోజున ఇక్కడ మొత్తం 21 మంది అరెస్టయినారు.

అల్లరిజరిగే అవకాశమున్న అన్ని స్థలాలలోనూ పోలీసులు కావలా కాస్తున్నారు.

విద్యార్థులు రువ్వడంవల్ల ఇక్కడికి సమీపంలో ఉన్నపుడు కాలేజీలో ఆరడజను మంది పోలీసులు గాయపడ్డారని అక్కడినుంచి వార్తవచ్చింది. అక్కడ విద్యార్థులు బస్సులను అడ్డగించారు. రాళ్ళుకువ్వి వాటిని చెదరగొట్టారు.

గృహ వసతి సౌకర్యాల పరిశీలన

జాతీయ భవన నిర్మాణ సంస నిర్ణయం

న్యూఢిల్లీ జూలై 22

భారత దేశంలోని గృహ వసతి పరిస్థితులను గురించి, ప్రామాణిక లెక్కలను సేకరించడానికి జాతీయ భవన నిర్మాణ సంస్థ నిర్ణయించింది. రాష్ట్రాలలోని గణాంక సమాచార శాఖల ద్వారా ఈ లెక్కలు సేకరించబడతాయి. న్యూఢిల్లీలోని ప్రభుత్వ వసతి వాడలలో రెండు గదులు ఇళ్ళలో నివసించే వారి జీవితపు అలవాట్లను కూడ పరిశీలించడానికి నిర్ణయించబడింది.

కావలెను

శాస్త్రీయ ఎంబ్రాయిడరీ చేయబడిన అంగవస్త్రములకు పార్టు టైము ఏజంట్లు కావలెను. శాంపిల్సు, వివరాలు ఉచితం.

Western Textiles, Ludhiana-6

ఇనుము ఖనిజం ఎగుమతులు

న్యూఢిల్లీ, జూలై 22

1957వ సంవత్సరంలో ఇండియా నుంచి 2,962000 టన్నుల ఇనుము ఖనిజం ఎగుమతి అయినట్లు తెలుస్తున్నది.

భారత దేశంలో ఇనుము ఖనిజాన్ని విశేషంగా కొంటున్న దేశాలు జపాన్, జెకోస్లవేకియా, పోలెండు. 1957 లో జపాన్‌కు 1 847.040 టన్నులు. జెకోస్లవేకియాకు సుమారు 470 000 టన్నులు, పోలెండుకు 188 2 8 టన్నులు ఇనుముఖనిజం ఎగుమతి అయింది.

ఇండియా నుంచి ఎగుమతి అయిన మొత్తం ఇనుము ఖనిజంలో నూటికి సుమారు 59 వంతులు జపాన్‌కు ఎగుమతి అయింది. అంతకుతరం సంవత్సరంలో ఎగుమతి అయిన ఖనిజంకంటే ఇది నూటికి 7 వంతులు అధికం. జెకోస్లవేకియా, పోలెండు, ఇటలీ, యుగోస్లావియాలకు కూడా పూర్వం కంటే అధికంగానే ఈ ఖనిజం ఎగుమతి అయింది.

ప్రభుత్వ వాణిజ్య సంస్థ 5 వేళ్ళలో 72 లక్షల టన్నుల ఇనుము ఖనిజాన్ని జపాన్‌కు సరఫరాచేసే విషయమై జపాన్ వాణిజ్య ప్రతినిధి వర్గంతో ఒప్పందం కుదుర్చుకున్నది.

ఆస్తుల బహిరంగ వేలం

1956 భారత కంపెనీల చట్టం విషయంలోను, మరియు ది హైదరాబాద్ ఇన్వెస్ట్‌మెంట్ సిండికేట్ లిమిటెడ్ (సభ్యుల ఇష్టాపూర్వకమైన లిక్విడేషన్‌లో నున్నది) విషయంలోను.

అమ్మకపు ప్రకటన

1956 భారత కంపెనీల చట్టంలోని 457 వ సెక్షను యొక్క (2) వ సబ్ క్లాజు, 1 నుంచి 4 వరకు మరియు 543 వ సెక్షను యొక్క (1) వ క్లాజులలో పేర్కొనిన అధికారాలను చలాయించి సదరు సంతకం చేసిన వారికి అధికారాన్నిస్తూ, 1958 మే 7వ తేదీన జరిగిన హైదరాబాద్ ఇన్వెస్ట్‌మెంట్ సిండికేట్ లిమిటెడ్ స్వాధీన్య సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానం ప్రకారం, దిగువ సంతకం చేసినవారు, కంపెనీ వాటాదార్ల ప్రయోజనార్థం, సదరు కంపెనీ యొక్క ఆస్తులను (ఎసెట్స్) ఆస్తులను, మూసివేయబడుతున్న కంపెనీగా, గుడ్‌విల్‌తో సహా ఆస్తులను, 1958 ఆగస్టు 25 వ తేదీ సోమవారంనాడు మధ్యాహ్నం 2 గంటలనుంచి 4 గంటల వరకు, బహిరంగ వేలంలో అమ్ముదురు.

కంపెనీని, దాని ఆస్తులను, మైనింగ్ డాక్యుమెంట్లను, హైదరాబాదులోని కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయంలో, కార్యాలయం పనిచేసే రోజులలోను, సమయాలలోను తనిఖీ చేసుకొన వచ్చును.

కొనదలచిన వారు అమ్మకపు షరతులు నిబంధనలు మరియు కంపెనీ ఆస్తులు (ఎసెట్స్) అమ్మకం సంబంధించిన వివరాలను, సదరు కార్యాలయం నుంచి పొందవచ్చును.

రిజిస్టర్డు కార్యాలయం:
నెం. 6-1-711, మహావీర్ రామ్‌రోడ్
(పాత్-రా పా-ఉస్మాన్)
హైదరాబాద్
1958 జూలై 25
ఫోన్ నెం: 4544 & 4957

(స.) కొండాలక్ష్మణ్ బాపూజీ
లిక్విడేటర్
ది హైదరాబాద్ ఇన్వెస్ట్‌మెంట్
సిండికేట్ లిమిటెడ్
ఇష్టాపూర్వకమైన లిక్విడేషన్‌లోనున్నది

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, పబ్లిక్ వర్క్స్ శాఖ

చిట్ టెండరు నోటీసు

పనిపేరు.- గుంటూరులో అంటురోగ నివారణ ఆసుపత్రి భవనము నిర్మించుట.

పై మదవారించిన పనికి సీలువేసిన టెండర్లు ఎల్. ఎస్. కంట్రాక్టు ఫారములో శ్రీ విజయవాడ సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరుగారిచే వారి ఆఫీసులో తే॥ 20-8-58 సాయంత్రం 4 గంటలవరకు తీసుకొనబడును. అవసరమైన వివరములను సూపరింటెండింగు ఇంజనీరుగారికి దరఖాస్తుపంపి తెప్పించుకొన వచ్చును.

1. టెండరు ఫారముల ఖరీదు రు 10-00 నగదు.
2. ప్రథమ ధరావత్తు రు. 5,000
3. అదనపు ధరావత్తు రు. 5,000
4. టెండరు పత్రముల కొరకు దరఖాస్తుల ఆఖరుతేది 16-8-1958

సం. సి. కృష్ణారెడ్డి,
సూపరింటెండింగ్ ఇంజనీర్, విజయవాడ సర్కిల్.



వార్తలు

శ్రీ రంగారెడ్డి నిజామాబాద్ పర్యటన

ఎరువులసప్లయి విషయమై రైతులకు హామీ

నిజామాబాద్, జూలై 24

ఏ.పి.సి.సి. అధ్యక్షులు శ్రీ విడతల రంగారెడ్డిగారు జూలై 17వ తేదిన కరీంనగరము నుంచి కారులో నిజామాబాద్ విచ్చేశారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో వారికి ఘనమైన స్వాగతం ఏర్పాటుచేయబడింది. కాంగ్రెస్ వర్కర్ల సందర్శనీ వారు కలుసుకున్నారు. స్థానిక సంస్థల వారితో చర్చలు జరిపి వారి కష్టసుఖాలు తెలుసుకొన్నారు.

శ్రీ రంగారెడ్డిగారు పగలు 2 గంటలకు కాంగ్రెసు వర్కర్ల సభలో ప్రసంగిస్తూ సంస్థను పటిష్ఠం చేయాలని ఉద్బోధించారు. పని సరళంగా జరగడానికి, సాధ్యమైనంత వరకు ప్రజలకు సహాయం చేయడానికి చేయవలసిన పనులను రంగారెడ్డిగారు జిల్లా, తాలూకా కమిటీల అధ్యక్ష, కార్యదర్శులకు బోధించారు.

అమోనియా సల్ఫేట్, పాడి మిశ్రమ ఎరువు సరఫరా విషయమైగూడా రైతుల ప్రతినిధులతో రంగారెడ్డిగారు చర్చలు జరిపారు. ఈ ఎరువులు ఇక ముందు వ్యవసాయ శాఖ వారి నుండి సహాయంలో అభ్యమయ్యేటట్లు చూస్తామని ఆయన హామీ యిచ్చారు.

నిజామాబాద్ ఇరిగేషన్ సమాలోచన సంఘం

నిజామాబాద్, జూలై 24

నిజామాబాద్ జిల్లా ఇరిగేషన్ సమాలోచనసంఘం జూలై 22వ తేదిన పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు కార్యాలయంలో జరిగింది. కలెక్టరు శ్రీ ప్రకాశ్‌రావుగారు అధ్యక్షత వహించారు.

ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రాష్ట్ర ఇంజనీర్లలో జిల్లా ప్రతినిధులు, ఇతర అధికారు సభ్యులూ సభలో పాల్గొన్నారు.

నిజాంసాగర్ కాల్వలలోనికి నీటిని సంవత్సరం చెరువులకు వదలుటకు కలిగిన కష్టాన్ని గూర్చి సభవారు విచారణ చేశారు.

చెరువులు ప్రాజెక్టులు శీఘ్రంగా పర్మించాలని కమిటీ సూచించింది.

ఇటీవల కురిసిన అకాలవృష్టి వల్ల గండిపడ్డ చెరువుల విషయాన్ని సభవారు విచారణ చేసారు. ఆ చెరువుల కింద పైర్లను రక్షించడానికి తీసుకోవలసిన చర్యలను సూచించారు.

నిజామాబాద్ యువజన కాంగ్రెస్ కమిటీ

నిజామాబాదు, జూలై 24

శ్రీ బి. ఎల్. గంగారామ్‌గారు నిజామాబాదు పట్టణ యువజన కాంగ్రెసు కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకొనబడినారు. శ్రీ ఎమ్. చంద్రశేఖర్ కార్యదర్శిగా ఎన్నికైనారు. ఇంకా ఆరుగురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు. ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు ఆర్గనైజర్ పర్యవేక్షణ క్రింద ఈ ఎన్నికలు జరిగాయి.

యాదగిరికి రవాణా సౌకర్యం

యాదగిరిగుట్ట, జూలై 19

యాదగిరి దేవస్థానానికి రాకపోకల సౌకర్యాలను గూర్చి దేవస్థానం డిప్యూటీ ఆఫీసరు శ్రీ వై. బసవయ్యగారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

శ్రీ స్వామివారిని దర్శించగోరు భక్తులు ఇంత వరకు రాయగిరి రైల్వే స్టేషన్‌లో దిగి వచ్చుచుండిరి. ఇప్పుడు రాయగిరి గ్రామమునుండి యాదగిరిగుట్ట క్రిందివరకు గవర్నమెంటు వారు ఒక రోడ్డును నిర్మిస్తున్నందున అక్కడి నుండి రాకపోకలు ఆపివేసినారు. పైకారణంగా భక్తులు వడగండ్లి స్టేషన్‌లో దిగిన యెడలవారికి టాంగా సౌకర్యము లభించి యే యిబ్బందులు లేకుండా గుట్ట చేరవచ్చును.

మోటారు కారులో వచ్చే భక్తులు హైదరాబాద్ హనుమకొండ రోడ్డు వంగపల్లి సమీపమునగల మైలు 7/1 వద్ద కారును చేసిన యెడల గుట్టవరకు రావడానికి మంచిరోడ్డు కలదు.

మఖ్తల్ గ్రామంలో వయోజన విద్యాప్రచారం

మఖ్తల్, జూలై 26

మఖ్తల్ గ్రామంలో క్రొత్తగా వయోజన విద్యాపాఠశాల ప్రారంభించడమైనది. ప్రారంభోత్సవం శ్రీ కృష్ణమూర్తి అధ్యక్షతలో జరిగినది. శ్రీ ఇ. హనుమయ్య అధ్యక్షత వహించారు. పాఠశాల పెక్కుమంది వయోజనులను ఆకర్షిస్తున్నది.

సూర్యాపేట విద్యార్థులపై చర్య

శ్రీ ఆర్. రాజేశ్వరరావు ఖండన

నల్లగొండ, జూలై 24

ఏ. ఐ. సి. సి. సభ్యుడు శ్రీ ఆర్. రాజేశ్వరరావుగారు, తాలూకా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ టి. వి. సీతారామరావుగారు సమిష్టిగా ఒక ప్రకటన చేస్తూ 'సూర్యాపేటలో గత ఏప్రిల్‌లో జరిగిన విద్యార్థుల సమ్మె సందర్భంలో నలుగురు విద్యార్థులను డిబార్ చేస్తూ విద్యాశాఖాధికారులు జారీచేసిన ఉత్తరువును ఖండిస్తున్నారు. "విద్యార్థులపై చర్యతీసుకొనబడదని విద్యాశాఖాధికారులు హామీ యిచ్చిన మీదటనే సమ్మె విరమించబడింది. పరీక్ష జరుగుతున్నప్పుడు హెడ్ మాస్టరు హాలులో మొరటుగా ప్రవర్తించాడని చెబుతూనే గదా విద్యార్థులు సమ్మె చేశారు. ఈ విషయాన్ని విద్యాశాఖాధికారులు పునర్విచారించి విద్యార్థులను డిబార్ చేస్తూ జారీ చేసిన ఉత్తరువును రద్దు చేస్తారని ఆశిస్తున్నాము" అని తమ ప్రకటనలో శ్రీ రాజేశ్వరరావు, సీతారామరావుగారలు అంటున్నారు.

నారాయణపురం మండల కాంగ్రెస్ కమిటీ సమావేశం

నారాయణపురం, జూలై 24

ఈ నెల 20 వ తేదిన సాయింత్రం 5-30 గంటలకు నారాయణపురం మండల కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం జరిగినది. ఈ సమావేశమునకు శ్రీ వి. రమాశంకర్‌గారు అధ్యక్షత వహించారు. సమావేశమునకు తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ చల్లగాగోపాలరెడ్డిగారు ప్రత్యేక ఆహ్వానంపై హాజరైనారు.

నారాయణపూర్ మునుగోడ్ గిద్దాపట్ సర్కిల్‌ను కలిపి ఏర్పాటుచేసిన జాతీయ విజ్ఞాన కేంద్రం యొక్క కార్యాలయాన్ని నారాయణపురంలో పెట్టవలయునని మండల కాంగ్రెస్ కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించినది.

సుల్తాన్‌పూర్ తాలూకా దేవరకొండ నుండి చర్లపల్లి వరకు మధ్యనున్న గ్రామాలకు వ్యవసాయం పెలుకు సమిత్తమై విస్తృతి సరఫరరించి ఇవ్వవలెనని ఈ సంఘం రైతులు పెట్టుకొన్న అర్జీపై వెంటనే పర్యతీసుకోవాలని సభ వారు ప్రభుత్వాన్ని కోరారు.

నారాయణపురం గ్రామ పంచాయతీ కమిటీ 10 మందిలో నుండవలసినది. కాని ఆరు ఇద్దరుగురు సభ్యులతో మాత్రమే నడుచుచున్నది. పైగా ఈ కమిటీకి ఒక వర్గము వారు తమ ఆధీనములో నుంచుకొని చట్టవ్యతిరేకపనులు చేయుచున్నారు. కావున ప్రభుత్వము వారు వెంటనే దీనిని రద్దుచేసి పునర్ వ్యవస్థీకరించవలెనని మండల కాంగ్రెస్ కమిటీ తీర్మానించినది.

వరవతి సహకార సంఘము అసిస్ట్రేషనుగురించి రైతులు తాలూకా కేంద్రములకు పోవుటకు చాలా కష్టముగానున్నది. కావున తాలూకా సబ్ రిజిస్ట్రారుగారు నెలలో కొన్నిరోజులు తాలూకా వుండవలే కేంద్రగ్రామాలకు వెళ్ళి అచటుపట్ల గ్రామాల అస్తులు రిజిస్ట్రేషను చేయవలెనని కూడా సభవారు తీర్మానించారు.

అమ్మకం పన్ను నిబంధనల సవరణ

హైదరాబాద్, జూలై 24

1957 నం. పు. ఆంధ్ర ప్రదేశ్ సాధారణ అమ్మకాల పన్ను చట్టం ప్రకారం రాష్ట్రంలో వేరుశెనగ కాయ మీద ప్రథమంగా కొనుగోలు జరిగిన సమయంలో పన్ను విధించబడుతుంది అలాగే వేరుశెనగ నూనె మీద కూడా ప్రథమంగా రాష్ట్రంలో కొనుగోలు జరిగినప్పుడు పన్ను విధిస్తారు. 1957 నం. పు. ఆంధ్ర ప్రదేశ్ సాధారణ అమ్మకాల పన్ను నిబంధనలలోని 25వ నిబంధన క్రింద, వేరుశెనగ నూనె ఉత్పత్తిదారు సదరు ఉత్పత్తిలో విని యోగించిన వేరుశెనగకాయ లేక విత్తులపైన పన్ను చెల్లించినట్లయితే, అతనికి రిబేటు ఇవ్వబడుతుంది. ఈ పద్ధతి వల్ల చాలా అవకతవకలు జరిగే అవకాశం ఉందని, పన్ను ఎగవేయటానికి విఘాతకరమగుతుందనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయబడింది. ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించింది. అమ్మకాల పన్నుసలహా సంఘానికి కూడా పరిశీలనకై యీ సమస్య పంపబడింది. ప్రస్తుతం అమల్లో గల రిబేటు విధానాన్ని తొలగించవలసిందని ఆ సంఘం వారు సలహా ఇచ్చారు. ఈ సలహాను ప్రభుత్వం అంగీకరించి, ఆంధ్ర ప్రదేశ్ సాధారణ అమ్మకాలపన్ను నిబంధనలలో, తదనుగుణమైన సవరణలు చేసింది.

ఖాదీ గ్రామోద్యోగ కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, జూలై 20

నేడు కేంద్ర ఖాదీ గ్రామోద్యోగాభివృద్ధి సంఘపు కార్యనిర్వాహక వర్గం శ్రీ ఎస్. ఎల్. శాస్త్రిగారి అధ్యక్షతన సమావేశమైనది. ఈ సమావేశంలో మెదక్ జిల్లా ప్రతినిధులు శ్రీ పి. సోమప్ప, శ్రీ జి. రామస్వామి తూప్రాన్, నల్లగొండజిల్లా ప్రతినిధులు శ్రీ పి. రాజారావు, ఖమ్మం మెట్టు జిల్లా ప్రతినిధులు శ్రీ కె. రామమనోహరరావు, నిజామాబాద్ జిల్లా సికింద్రాబాద్, హైదరాబాద్ ప్రతినిధులు ప్రత్యేక ఆహ్వానంపై అఖిల భారత, ఖాదీ గ్రామోద్యోగ కమిషన్, దంపుడు బియ్యపు శాఖ రాష్ట్రాధికారులైన శ్రీ కె ఆర్. శాకర్‌గారు, సభలముల్లో హాజరైనారు.

ఈ సమావేశాన్ని శ్రీ కె. శాకర్‌గారు ప్రారంభిస్తూ, మన దేశంలో గ్రామ వృత్తుల ప్రాముఖ్యతను గూర్చి వివరించారు.

తరువాత సంఘాధ్యక్షులు శ్రీ శాస్త్రిగారు మాట్లాడుతూ, నేటి పరిస్థితులు, ప్రజావసరములను బట్టి, పాఠశాలకోత్పత్తులను చాల చురుకుగా సాగిస్తూ, అవినీతికి, అలజడికి, అధికలాభాలకు తావులేని వాతావరణంలో ఒక్కుమ్మడిగా ముందుకు సాగిపోవాలని అన్నారు.

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

హైదరాబాద్

ఉస్మాన్‌గంజ్ ఫోన్: 4251

25-7-1958 శుక్రవారం

బంగారు తీగలు	72-0-0	72-8-0
సన్నబియ్యంకొ॥	63-0-0	74-0-0
దొడ్డు బి॥	57-0-0	58-0-0
బి॥ అక్కుళ్లు	60-0-0	63-0-0
19 వ నెంబరు	58-8-0	62-0-0
గొట్టె బియ్యము	52-0-0	53-0-0
24 నెంబరు బి॥	70-0-0	72-0-0
కుసుమ బి॥	62-0-0	63-0-0
ఢిల్లీభోగాలు బి॥	64-0-0	—
కె. 12 బియ్యము	63-0-0	—
జొన్నలు-ఆల్లవి	41-0-0	42.8 0
" చట్టి	41-0-0	—
" పచ్చ	39-4-0	40-0-0
నిమ్మపు	59-0-0	60-0-0
కందులు	60-12-0	61-8-0
ఎర్రకందులు చి॥	55-0-0	58-0-0
పెసలు	70-0-0	71-0-0
మినుములు	56-4-0	57-4-0
శనగలు	50-0-0	50-10-0
ఉలవలు	44-5-0	45-0-0
బెల్లం	48-0-0	52-0-0
ఎస్.కె.కె.	65-0-0	67-0-0
అవిశలు	63-0-0	65-0-0
మెంతులు	7-9-0	8-2-0
వోమ	7-4-0	8-6-0
మిర్చి	178-0-0	200-0-0
చింతపండు	45-0-0	55-0-0
ఉల్లిగడ్డ	18-4-0	19-0-0
గోధుమలు	76-0-0	78-0-0
ఎర్ర గోధుమలు	60-0-0	—
కుసుమలు	45-0-0	67-0-0
నువ్వులు	100-0-0	115-0-0
ఆలాతిపలుకు చి॥	60-8-0	67-0-0
ఆలాతిపలుకు పె॥	93-0-0	94-0-0
ఆముదాలు	68-8-0	—
ఉత్తిగింజలు	84-8-0	85-8-0
నూనె 12 సేర్లు	17-0-0	—
కండిపప్పు పె॥	83-0-0	84-0-0
కండిపప్పు చి॥	75-0-0	78-0-0
మినప పప్పు	75-0-0	78-0-0
పెసర పప్పు	80-0-0	95-0-0
శనగ పప్పు	59-0-0	63-0-0
సిరశనగపప్పు	72-0-0	82-0-0
లంకపప్పు	63-0-0	—
ధనియాలు	57-0-0	60-0-0
యిలాతికాయ	62-0-0	63-0-0
యెల్లిగడ్డ	9-0-0	11-8-0
తవుడు	10-0-0	11-0-0
అంచూర్	12-4-0	15-0-0
చిరంజీలు	123-0-0	—

వెండి, బంగారం ధరలు

ఒబ్బడ భూమయ్య, నారాయణ వెండి బంగారం నగల వర్తకులు,
సర్దిలంబర్ బజారు, హైదరాబాద్-వ
25-7-1958 ఫోన్ నెం॥ 5260

తేజాపు బంగారం	106-25
6సాన్ మార్కు బిళ్లలు	106-75
వెండి తు॥ 100 కి॥	180-00
వెండి చిల్లరధర	1-60
సవరను	70-50

వాకవాణి

ఆదివారం, జూలై 27, 1958

హైదరాబాద్

405.4 మీటర్లు (740 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-50 సుప్రభాత్ 7-00 తెలుగున వార్తలు 7-15 భక్తి మకరంద్ 7-45 ప్రాంతీయ సుగమ్ సంగీత్ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 సుప్రభాతమ్ 8-45 భగీరథ్ శర్మ, బృందము: భజన్ 9-00 పిల్లల కార్యక్రమము (ఉర్దూ) 9-45 నేటి విశేష కార్యక్రమము (ఉర్దూ) 10-15 విరామ సంగీతము 10-20 ఎం. మీనాక్షిదేవి: గీతావళి 10-30 సంగీత రూపరచన 11-00 మంచాల జగన్నాథరావు: వీణ 11-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ 1-00 మరాటీలో కార్యక్రమము 1-45 నాదస్వరం 1-50 తెలుగున వార్తలు 2-00 శాస్త్రీయ సంగీత్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 ఆటవిడుపు 2-00 వాతావరణ మాచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామసీమ 7-30 మంచాల జగన్నాథరావు: వీణ 8-30 ఆంగ్లమున ప్రసంగం 8-45 రేడియో వార్తావాహిని 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 రసమయి 9-45 కె రాజలక్ష్మి: గీతావళి 10-00 నలామ్‌బోర్ మర్మియా యా సజ్జద్, బృందము 10-15 మర్మియా బోర్ సోహా: మహమూద్ అలీ, బృందము 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార తరంగిణి 6 40 భక్తిరంజని 7-00 తెలుగున వార్తలు 7-15 భక్తి శ్రీరామశాస్త్రి: వీణ 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 సుప్రభాతమ్ 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 ఎ. ఐ. ఆర్, వాద్య బృందము 1-30 శాస్త్రీయ సంగీతము 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2-00 సుగమ్‌సంగీత్ 2-20 ఆటవిడుపు 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఉభయ కుశలోపరి-కోతల ఉత్తరాలకు జవాబులు 7-40 సుగమ్ సంగీత్ ఎమ్.వి. నాగరాజు 8-00 సి హెచ్. సీతాదేవి 8-30 ఆంగ్లమున ప్రసంగము 8-40 శాస్త్రీయ సంగీతము 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 సుగమ్ సంగీత్ 9-30 రసమయి 9-45 శాస్త్రీయ వాద్య సంగీతము 10-00 సి హెచ్. సీతాదేవి 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విద్యార్థులకు వ్యాసరచన పోటీ

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా

హైదరాబాద్, జూలై 24

వచ్చే స్వాతంత్ర్య దినోత్సవ సందర్భాన రచయితల సహకార సంఘమైన సహకారి జనసాహిత్య ప్రకాశన అనే సంస్థ కళాశాల పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీ యేర్పాటు చేస్తున్నది. హిందీ, కన్నడ, తెలుగు, మరాటీ భాషలలో ఈ పోటీలు వివేకవర్ధనీ కళాశాలలో ఆగస్టు 10 వ తేదీన పగలు 11 నుంచి 2 వరకు జరుగుతవి. పోటీ చేయగోరే విద్యార్థులు తమ పేర్లను ఆగస్టు 8 వ తేదీ లోపుగా పంపాలి. కళాశాల విద్యార్థులు 'స్వతంత్ర భారతంలో గ్రామాభివృద్ధి' అనే విషయంపైనా హైస్కూలు విద్యార్థులు 'అస్పృశ్యత: దాన్ని నిర్మూలించే మార్గాలు' అనే విషయాన్ని గూర్చి వ్యాసం వ్రాయాలి "సహకార జన సాహిత్య ప్రకాశన్, లోతీ బస్‌స్టాండ్, హైదరాబాద్" అనే చిరునామాకు విద్యార్థులు తమ పేర్లను ఆగస్టు 8 వ తేదీలోపుగా పంపాలి. ఉత్తమ వ్యాసాలకు రెండు బహుమానాలు ఇవ్వడమవుతుంది.

జోగిపేట, జూలై 24

శ్రీ కృష్ణస్వామి ముదిరాజుగారు హైదరాబాద్ కార్పొరేషన్ మేయర్‌గా ఎన్నిక అయినందులకు జోగిపేట ముదిరాజీయుల తరపున, సంఘ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు తమ హర్షాన్ని వెలిబుచ్చినారు.

పిండిమరలకు ప్రభుత్వంచే గోధుమ సరఫరా

న్యూఢిల్లీ, జూలై 24

పిండిమరలు గోధుమను పెద్ద మొత్తాలలో ఖరీదు చేసి ధరలు పెరగడానికి కారణ భూతమౌతున్నందున ఉత్తరప్రదేశ్ మధ్యప్రదేశ్, రాజస్థాన్ బొంబాయి రాష్ట్రాలలోని పిండిమరలు బజారులో గోధుమను ఖరీదు చేయరాదని భారత ప్రభుత్వం ఒక నిషేధపు ఉత్తరవును జారీ చేసిందని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ ఒక అధికార ప్రకటన చేసినది.

అయితే, ప్రభుత్వమే ఆయా మిల్లులకు ప్రభుత్వ నిలవలనుంచి దిగుమతి చేయబడిన గోధుమను విక్రయించగలదని కూడా ఆ ప్రకటనలో పేర్కొనబడినది.

కలకత్తా, బీహారు, అస్సాం, దక్షిణాది రాష్ట్రాలలో కూడా పిండిమరలు బజారు నుంచి గోధుమను కొనరాదని ఇది వరకే నిషేధించబడి వాటికి కూడా ప్రభుత్వమే దిగుమతి అయిన గోధుమను తమ నిలవలనుంచి ఆయా మిల్లులకు సరఫరా చేస్తోంది.

ఆగస్టు 15 జీతంతో సెలవు

యజమానులకు ప్రభుత్వ ఆదేశం

న్యూఢిల్లీ, జూలై 24

భారత స్వాతంత్ర్య దినాన అనగా ఆగస్టు 15 వ తేదీ ఉత్సవాలలో, లోగడవలెనే కార్మికులు జీతం నష్టం లేకుండా పాల్గొనవచ్చునని కేంద్ర కార్మిక, ఉద్యోగ సదుపాయాల మంత్రిత్వ శాఖ ఉత్తరువు చేసినదని, భారత ప్రభుత్వం పారిశ్రామిక సంస్థల ప్రధానాధికారులకు ఆదేశాలుపంపినది దేశంలో అనేక పారిశ్రామిక సంస్థలు ఆగస్టు 15 వ తేదీ సెలవు దినంగా ప్రకటించాయని. ఆ విధంగా ప్రకటించని సంస్థలు ఆ రోజున జీతంతో కూడిన ఆదనపు సెలవు దినంగా వరిగణించాలి గాని ఆ రోజుకు బదులు మరొక రోజు పని చెయించరాదనీ కేంద్ర కార్మిక, ఉద్యోగ సదుపాయాల మంత్రిత్వ శాఖ నేడొక పత్రికా ప్రకటన చేసింది.

శాంతి సంరక్షణలో తటస్థరాజ్యాల పాత్ర

రష్యా ప్రధాని ఉద్ఘాటన

మాస్కో, జూలై 24

దురాక్రమణను ప్రతిఘటించి, యుద్ధాన్ని నివారించగలంతగా నేడు శాంతి శక్తుల వృద్ధి చెందాయని సోవియట్ ప్రధాని శ్రీ నికిటా క్రుశ్చేవ్ నేడిక్కడ అన్నారు

ఛాన్సలర్ డాక్టర్ కొన్‌రాడ్ అధ్వర్యాన ఆరుదేశాల ఆస్ట్రేలియా ప్రతినిధివర్గ గౌరవార్థం క్రెమ్లిన్ గార్డెన్‌లో ఏర్పాటుచేయబడిన సన్మాన సభలో ప్రసంగిస్తూ శ్రీ క్రుశ్చేవ్ పై విధంగాఅన్నట్టు సోవియట్ వార్తాసంస్థ టాస్ ప్రకటించినది.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"కాని యుద్ధ నివారణ అంత సులభం కాదు, యుద్ధం రావాలని కలలు కంటూ, అందుకు సిద్ధమౌతున్న యుద్ధోన్మాదులు ఇంకా ప్రపంచంలో ఉండడమే ఇందుకు కారణం."

శాంతి పరిరక్షణలోనూ, ప్రపంచ ప్రతిష్ఠంభనను సడలించటంలోనూ తటస్థరాజ్యాలు ప్రముఖపాత్ర వహించగలవంటూ, ఆస్ట్రేలియా కూడా ఈ విషయంలో తోడ్పడగలదన్న ఆశాభావాన్ని ప్రకటించారు.

శ్రీమతి లలితాసాచార్

హైదరాబాద్, జూలై 24

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సతీమణి శ్రీమతి లలితాసాచార్ నేడు సుల్తాన్ బజార్ ఆసుపత్రిని దర్శించింది. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జోహరాబీల్ ప్రగమీగారు, ఆర్. ఎమ్. ఓ. డా॥ జోషీగారు వారికి స్వాగతం ఇచ్చి ఆసుపత్రిని చూపారు.

కావలెను

ఒక కంటి ఆప్టామెట్రిస్ట్, ఎడ్జర్ మరియు గ్లేజర్ పార్టు టైముగా గాని లేక పూర్తిగాని కావలెను. మంచి జీతం, షరతులు. మధ్యాహ్నం 4 నుంచి రాత్రి 9 గంటల మధ్య క్రింది వారితో సంప్రదించండి.

జనత ఆప్టిషియన్స్
నిజాంషాహి రోడ్, హైదరాబాద్.

ముద్రణం * ప్యాకింగ్
లేఖనము * ర్యాపింగులకు

సిర్పూరు కాగితమును

ఉపయోగించండి

ఆర్ట్ పేపర్, క్రోమోబోర్డులతోసహా అన్నిరకములైన

కాగితములను తయారుచేయువారు

క్రీమ్‌లెయిడ్, కలర్ ప్రింటింగ్

మా ప్రత్యేకత

ది సిర్పూర్ పేపర్ మిల్సు లిమిటెడ్

సిర్పూర్-కాగజ్‌నగర్, సెంట్రల్ రైల్వే

వివేక వర్ధనీ హైస్కూలు స్వర్ణోత్సవము

హైదరాబాద్, జూలై 25

వివేక వర్ధనీ హైస్కూలు స్వర్ణోత్సవం నవంబరు 2 తేదీ గాక 1958 అక్టోబరు 10వ తేదీన జరపబడు తుందని పాఠశాలాధికారులు తెలియ జేస్తున్నారు.

రహీం ఫుట్‌బాల్ కోచింగ్ పాఠశాల

హైదరాబాద్, జూలై 25

రహీం ఫుట్‌బాల్ కోచింగ్ పాఠశాల పాలకవర్గ సభ ఆగస్టు 10న తేదీ సాయంకాలం 6-30కు ఆ పాఠశాల పాలకవర్గాధ్యక్షులు శ్రీ వి. బి. రాజుగారి నివాసంలో జరుగుతుంది.

డాక్టర్ సయ్యద్ అబ్దుల్ రహీమ్‌గారు

ఎమ్ బి (జి. ఓ ఎమ్. ఎస్) ఎఫ్. ఆర్. సి యస్ (ఇంగ్లండు) కండ్ల సర్జన్ మరియు నేత్ర చికిత్సకులు (లండన్) సివిల్ సర్జన్, మాజీ మొహతమీమ్ (ఉస్మానియా ఆసుపత్రి) ఇటు వ్రాయుచున్నారు: "ఈ మధ్య డాక్టర్ లుఖ్మాన్, ప్రొప్రయిటర్ "జనతా ఆప్టిక్స్" ని జాంపాహి రోడ్, నా కొరకు రెండు దృష్టుల కంటి అద్దములు చేసి ఇచ్చారు. ప్రేమతో చేసిన ఈ కంటి అద్దాలు సంతృప్తి కరంగా ఉన్నాయి. అద్దాలు కూర్పు లెన్స్ సెంటరింగ్ లకు చాలా శ్రమపడ్డారు. దీనికి నేను వారికి సర్వదా కృతజ్ఞుడను. వీరు తమ అనుభవంతోను, నిపుణతతోను నమ్మకంగా చిర కాలం నుంచి ఈ పనిని నిర్వహిస్తున్నారు."

తేదీ: 1957 మార్చి 28.

(సం) డా॥ ఎస్. ఏ. రహీం

కేరళ కాంగ్రెస్ సానుభూతి

(2వ పేజీ తరువాయి)

రాష్ట్రంలో పెక్కు చోట్ల విద్యార్థులు తదితరులపై కమ్యూనిస్టుల గూండా చర్యలు జరగటాన్ని కె. పి. సి. సి. ఆందోళనతో గమనించినదు కూడా ఆయన వెల్లడించారు.

సీతారాం టెక్స్‌టైల్ మిల్లు కార్మికుల ఆందోళన విషయంలోనూ, బోటు కార్మికుల విషయంలోనూ, ఐ. ఎన్. టి. యు. సి. పట్ల ప్రభుత్వం సక్రమ వైఖరి అవలంబించటంలేదనీ, రాజకీయ పక్షపాతం చూపించబడు తున్నదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో గత రోజుల సంఘటనలనుబట్టి చూస్తే, ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ సూచించిన అంతర్యుద్ధాన్ని కమ్యూనిస్టు పార్టీ అప్పుడే ప్రారంభించినట్టు కనిపిస్తున్నదని కాంగ్రెస్ సమావేశంలో పెక్కుమంది సభ్యులు అభిప్రాయపడినారట. కేరళ ప్రజలకు దాపురించిన ఈ ప్రమాదాన్ని గూర్చి ప్రజలను హెచ్చరించటానికి, సవాలును ఎదుర్కొనటానికి కె. పి. సి. సి. సర్వ సన్నద్ధం కాగలదని కూడా శ్రీ జోష్ మథన అన్నారు.

వైరాలో వరి పరిశోధన కేంద్రం

హైదరాబాద్, జూలై 24

ఖమ్మం జిల్లా వైరాలో రు 47,000 ల ఖర్చుతో వరిపరిశోధన కేంద్రమును ఏర్పాటుచేయు పథకమును ప్రభుత్వం మంజూరు చేసింది. పథకం ప్రారంభించిన తేదీ నుండి 3 సంవత్సరాల వరకు యీ పథకం మంజూరు చేయబడింది. వరంగల్లు, ఖమ్మం జిల్లాలకు పనికివచ్చే, ఆలస్యంగా నాట్లువేసే వరి రకాలను రూపొందించటానికి యీ పథకం ఉద్దేశించబడింది.

నేటి నుండి ప్రారంభం!

వినోద ప్రొడక్షన్స్‌వారి

మహాదేవి

సావిత్రి, ఎమ్.ఎన్. రాజు, ఎమ్. జి. రామచంద్రన్

విజయలక్ష్మి—అమీర్‌పేట

(Cima) - పూర్ణారిలీజ్ -

విజయవంతమైన 8 వ సంయుక్త వారం!

ప్రతిభా వారి

దొంగలున్నారు జాగ్రత్త!

నటీనటులు: జగ్గయ్య, జి. వరలక్ష్మి, గిరిజ, రాజనాల, గుమ్మడి, హేమలత, ఇత్యాదులు

రీగల్ హైదరాబాద్ — సెలక్ట్ బొలారం

ఆటల సమయాలు: 3-00, 6-00, 9-30

సోమవారంనాడు 2 థియేటర్లలోను 3 00 గంటలకు మ్యాటినీ గలదు

రాజరాజేశ్వరి — వరంగల్

(Cima) — పూర్ణారిలీజ్ —

నేడే చూడండి! నేడే చూడండి!!

బి. ఏ ఎన్. ప్రొడక్షన్స్‌వారి

చెంచు లక్ష్మి

నాగేశ్వరరావు, అంజలి దేవి, రంగారావు, రేలంగి, ఎ. వి. సుబ్బారావు, పుష్పవల్లి, గుమ్మడి, సంధ్య, ఇ. వి. సరోజ

రమణ్ — హైదరాబాద్

శని, ఆది, సోమవారాలలో 3 ఆటలు 3-00, 6-15, 9-30

(Cima)

నాగార్జున సాగర్ ప్రాజెక్టు

తగినంత డబ్బు లభ్యం కాకపోతున్నందుకు ఆందోళన

హైదరాబాద్, జూలై 24

నాగార్జున సాగర్ కంట్రోల్ బోర్డు సమావేశం నిన్న గ్రీన్ లాండ్స్‌లో జరిగింది. ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

వర్తమాన సంవత్సరంలో నాగార్జున సాగర్ డామ్ నిర్మాణానికీ, కాల్వల నిర్మాణానికీ తగినంత డబ్బు కేటాయించబడనందుకు సభలో అందు ర్రాలెవ్వరూ ప్రస్తావించబడిందని తెలుస్తున్నది.

వర్తమాన సంవత్సరానికి రూ 11 కోట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరిందికాని రూ 7 కోట్లు మాత్రమే కేంద్రం నుంచి లభ్యమైనవి. ఈ రూ. 7 కోట్లలో గత మూడు మాసాల్లో దాదాపు రూ. 2.5 కోట్లు ఖర్చయినవి. మిగిలి ఉన్న తొమ్మిది నెలలకూ 4,5 కోట్లు చాలవని సభవారు భావించారు.

ఇదివరకే చేపట్టిన పాతికట్టు పనులను జయప్రదంగా పూర్తిచేయ వీలవడానికి గాను ఇంకా రూ. 4 కోట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని అభ్యర్థించాలని సభవారు నిర్ణయించారని గూడా తెలుస్తున్నది.

ఉస్మానియా అధికారుల ఉదాసీనభావం

వర్కర్ల ఆందోళన

హైదరాబాద్, జూలై 24

కరువుభత్యాన్ని కాస్త్రీకరణగా ఆరు రూపాయలు పెంచే విషయంలో ఉస్మానియా విశ్వవిద్యాలయాధికారులూ, ప్రభుత్వమూ అవలంబిస్తున్న ఉదాసీనభావం వర్కర్లకు చాలా ఆందోళన కలిగిస్తున్నదని విశ్వవిద్యాలయమజ్దూర్ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. గోవిందసింగ్ ఈరోజున ఇక్కడ ప్రకటించారు.

ఈ విషయంపై విశ్వవిద్యాలయాధికారులూ, ప్రభుత్వమూ త్వరగా చర్య తీసుకోవాలని గోవిందసింగు గారు విజ్ఞప్తి చేస్తూ వారిలా చేయకపోయినట్లయితే ఆగస్టు 27 వ తేదీన దేశమంతటా లేబర్ యూనియన్ ఏకమై చేయదలుస్తున్న సమ్మెలో తాము చేరడం తప్పనిసరి అవుతుందని అంటున్నారు.

రోడ్డు రవాణా కార్మికులలో కమ్యూనిస్టుల పలుకుబడి

నానాటికీ సన్నగిల్లు తున్నదని శ్రీ రామస్వామి

హైదరాబాద్, జూలై 24

రోడ్డు రవాణా కార్పొరేషన్ పనివారలో కమ్యూనిస్టుల పలుకుబడి నానాటికీ సన్నగిల్లుతున్నదనీ, కమ్యూనిస్టులు కార్మికుల సమస్యలను పరిష్కరించ జాలక పోవడమూ, తమ రాజకీయోద్దేశాలకు గాను వర్కర్లను ఉపయోగించుకోడమూ ఇందుకు కారణమని ఐ. ఎన్. టి. యు. సి. కి అనుబంధంగా ఉన్న రోడ్డు రవాణా కార్పొరేషన్ వర్కర్ల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ రామస్వామిగారు అంటున్నారు.

కమ్యూనిస్టుల చెప్పుచేతలో ఉన్న కార్మిక యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రకటనపై శ్రీ రామస్వామిగారు వ్యాఖ్యానిస్తూ తమ అవమానాన్ని కప్పిపుచ్చడానికి గాను కమ్యూనిస్టులు దినదిన ప్రవర్ధమానమవుతున్న ఐ. ఎన్. టి. యు. సి. యూనియన్ పై ఆరోపణలు చేస్తున్నారని, అంటున్నారు.

'వర్కర్లు ఐ. ఎన్. టి. యు. సి. పక్షాననే ఉన్నారు. ఉత్తరోత్తరా రోడ్డు రవాణా కార్పొరేషను వర్కర్లకు ఐ. ఎన్. టి. యు. సి. యే ఏకైక ప్రతినిధి సంస్థగా ఉంటుందని నేను ఆశిస్తున్నాను. కార్మికుల న్యాయసమ్మతమైన కోర్కెలను తీర్చడానికి నిరంతరంగా చేస్తున్న కృషిని ఇకముందు గూడా ఐ. ఎన్. టి. యు. సి. సాగిస్తుంది. రోడ్డు రవాణా కార్పొరేషన్ వర్కర్ల నిజమైన ప్రతినిధులు ఎవరో ప్రజలు తెలుసుకొనే రోజు త్వరలోనే వస్తుంది' అని శ్రీ రామస్వామిగారు తమ ప్రకటనలో అంటున్నారు.

Printed and Published by Srimati Seeta Yudhvir at Vir Milap Press, Mukaram-Jahi Road, Hyderabad, Editor; K. S Subrahmanya

బాగ్దాద్ కూటమి నుంచి తప్పుకొన టానికి ఇరాక్ నిశ్చయం

న్యూఢిల్లీ, జూలై 24

బాగ్దాద్ కూటమినుంచి వైదొలగాలని కాము సంకల్పించు కొన్నట్టు ఇరాక్ ప్రభుత్వం భారత ప్రభుత్వానికి తెలియజేసినది.

బాండుంగ్ సూత్రాలకు కట్టుబడి ఉండగలమని ఇరాక్ భారత ప్రభుత్వానికి హామీ ఇచ్చినట్టు కూడా తెలుస్తున్నది.

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో గలాభా

లక్నో, జూలై 24

బకాయిలు చెల్లించవద్దని, శిస్తులు తగ్గించవద్దని, ప్రతిపక్షాలు వ్యవసాయదారులను పురికొల్పుతున్నాయని నేడు ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో రెవెన్యూ మంత్రి శ్రీ చరణ్‌సింగ్ ఆరోపించటంతో సభలో కొద్ది నిమిషాల పాటు పెద్ద గందరగోళం జరిగినది.

గవర్నర్ ప్రసంగంపై జరుగుతున్న చర్చకు శ్రీ సింగ్ సమాధానమిస్తూ పై విధంగా ఆరోపించారు. బలవంతాన శిస్తు వసూలు చేయబడిన సంఘటనలు ఎక్కడైనా ఒకటి జరిగితే జరిగివుండవచ్చు. ప్రతిపక్షాలు ఒక్క సంఘటనైనా ఉదహరించ లేకపోయారు.

"గ్రామీణ ప్రాంతాలలో ప్రతిపక్షాల వారు విచ్ఛిన్నకర పాత్ర వహిస్తున్నారు. శిస్తులు చెల్లించవలదని వ్యవసాయదార్లను పురికొల్పు తున్నారు. శిస్తు వసూలు నిబంధనపై దౌర్జన్యాలు జరిపి, శిస్తు ఎగవేత వాతావరణం కల్పిస్తున్నారు: అబద్ధప్రచారాలను సాగిస్తున్నారు."

శ్రీ సింగ్ పై విధంగా అన్న వెంటనే ప్రతిపక్ష సభ్యులు ఒక్కుమ్మడిగా 'ఆరోపణలు అబద్ధం, వెంటనే ఉపసంహరించుకోవాలి, అని నినాదాలు చేశారు ప్రతిపక్ష సభ్యులు గోల ప్రారంభించిన వెంటనే ప్రభుత్వ పక్ష సభ్యులు కూడా కేకలు ప్రారంభించారు. స్పీకర్ ఎ. జి ఖేదా నిశ్శబ్దంగా ఉండవలసిందని సభ్యులను హెచ్చరించారు.

పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీసిన ప్రతిపక్ష నాయకుడు శ్రీ త్రిలోక్ సింగ్ ఇలా ప్రశ్నించారు:

"ఒక మంత్రి ప్రతిపక్షాలపై తప్పుడు ఆరోపణలను చేయవచ్చునా?"

మంత్రి ఎవరి పేరూ ఎత్తి ఆరోపణలు చేయలేదనీ ప్రతిపక్షాలపై చేసిన విమర్శకు అభ్యంతరం పెట్టడానికి వీలు లేదనీ స్పీకర్ శ్రీ ఖేదా రూలింగ్ ఇచ్చారు.

ప్రస్తుత లాభాల డిపాజిట్లు పథకం రద్దు

నిలవ మొత్తాల వాపసుకు విధానం ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 24

ప్రస్తుత లాభాల డిపాజిట్ల పథకం 1958 ఏప్రిల్ 1వ తేదీన ఉపసంహరించబడిన కంపెనీల పేర నిలవఉన్న మొత్తాలను వాపసు చేసుకోడానికి భారత ప్రభుత్వం విధానాన్ని ప్రకటించినదని కేంద్ర ఆర్థిక సుంకితత్వ శాఖ రెవెన్యూ విభాగం నేడొక పత్రికా ప్రకటన చేసింది. ఆ ప్రకటనలో మరికొంత ఇలా వున్నది: "అట్టి డిపాజిట్లు చేసిన కంపెనీ ఆ డిపాజిటు రిజర్వ్‌బ్యాంకు ఏ శాఖలో చేస్తే ఆ శాఖకు దరఖాస్తు పంపాలి, డిపాజిటుచేసిన తేదీ డిపాజిటు మొత్తం, తిరిగి ఇవ్వవలసిన మొత్తం మొదలైన వివరాలతోపాటు బ్యాంకువారు పంపిన తాజా మెమొరాండం కూడా పంపాలి, దరఖాస్తు రాగానే అందులో పేర్కొనబడిన సెక్యూరిటీలు లేక వగదు డిపాజిట్లు ప్రభుత్వ ఖాతాలో వున్నదీ లేనిదీ పరిశీలించి, నిలువ మొత్తాన్ని వాపసుచేసే రోజు వరకూ వడ్డీతోసహా మంజూరు చేస్తారు, ఇతర వివరాలకు తమకు సమీపంలోని రిజర్వు బ్యాంకు నుంచిగాని ఏజెన్సీ బ్యాంకు నుంచిగాని తెలుసుకోవాలి.

దండకారణ్య ప్రాంతాభివృద్ధికి కేంద్ర సంస్థ ఏర్పాటు

న్యూఢిల్లీ, జూలై 24

దండకారణ్య ప్రాంతాన్ని త్వరితగతిని అభివృద్ధి చేయటానికి కేంద్ర అధికార సంస్థ నొకదానిని నెలకొల్పాలని భారత ప్రభుత్వం నిశ్చయించినది.

బొంబాయి, జూలై 25

లైసెన్సు పొందకుండా బహిరంగ సభలో లౌడ్‌స్పీకర్‌ను ఉపయోగించినందుకుగాను బొంబాయి హైకోర్టు నేడు అహమదాబాద్ మిల్లు మజ్దూర్ మండల అధ్యక్షునికి 25 రూపాయల జరిమానా విధించినది.

పార్టీ ఆదేశాలను ఉల్లంఘించేవారిపై తీవ్రచర్య

నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని హెచ్చరిక

హైదరాబాద్, జూలై 25

కాంగ్రెస్ పార్టీ ఆదేశాలను ఉల్లంఘించి పార్టీని విచ్ఛిన్నం చేయజూసే ప్రయత్నం చేసేవారిపై తీవ్ర చర్య తీసుకోబడుతుందని నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ నరసింగ్ ప్రసాద్ జైస్వాల్ ఈరోజున హెచ్చరిక చేశారు.

పార్టీ ఆదేశాలను ధిక్కరించడానికి ప్రయత్నించేవారిని ఏ పార్టీ గూడా సహించదని ఆయన అన్నారు.

శ్రీ జైస్వాల్ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ హైదరాబాద్ మునిసిపల్ కాంగ్రెస్ పార్టీలో ఇటీవల జరిగిన సంఘటనలనుగూర్చి ప్రస్తావించి ఇలా అన్నారు: "ప్రజల క్షేమలాభాలకు, ఓటర్ల క్షేమలాభాలకు కృషి చేయడం పార్టీ ప్రధాన కర్తవ్యం. వ్యక్తుల భయాలకు ప్రాముఖ్యం ఇవ్వకూడదు" అని అన్నారు. మేయర్ పదవికి అభ్యర్థిని ఎంచుకోడంలో కాంగ్రెస్ కార్పొరేటర్లపై ఎట్టి ఒత్తిడీ తీసుకొని రాబడలేదని ఆయనఉద్ఘాటిస్తూఇలాఅన్నారు. "అల్ప సంఖ్యాక వర్గము ఉండి అధిక సంఖ్యాక వర్గం యొక్క నిర్ణయాలను అంగీకరించని వారుగూడా మెజారిటీ నిర్ణయాన్ని శిరసావహించాలి. ప్రజాస్వామ్యమంటే ఇదే. స్వల్ప సంఖ్యలో ఉన్నవారు పార్టీ విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారని స్పష్టమైనప్పుడు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జోక్యం కలిగించుకోడం న్యాయమే. మేయర్ ఎన్నిక సమయమున వి. సి. సి. ప్రధాన కార్యదర్శులు కార్పొరేషన్ హాలులో ఉండడం అక్షేపణీయమని నేను భావించను. కమ్యూనిస్టుల చెప్పుచేతలలోఉన్న టి. సి. సి. గోరంతలను కొండంతలు చేయడం సంతాపకరం. కాంగ్రెస్‌లోని స్వల్పవిభేదాలను కమ్యూనిస్టులు తమ పార్టీ ప్రయోజనాలకోసం ఉపయోగించుకోడం ఎంతమాత్రమూ తగదు' అని జైస్వాల్ అన్నారు.

'మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ నగర కాంగ్రెస్ కమిటీకి ప్రత్యక్షంగా బాధ్యతవహిస్తున్నది. గాంధీ భవనంలో జరిగిన పి.సి.సి. సభలో మేయర్ పదవికి ఎంచుకోదగిన నలుగురి పేర్లూ సూచించబడినవి, వారిలో ఒక్కరిని ఎంచుకోవాలని తీర్మానించబడింది. నగర కాంగ్రెస్ కమిటీ ఆ పేర్లను సూచించింది. సరియైన పద్ధతే అవలంబించబడింది.' అని అన్నారు.

స్థాయీ సంఘ ఎన్నికలలో పార్టీ క్రమశిక్షణాన్ని భగ్నంచేసిన వారిపై చర్య తీసుకోబడుతుందనీ శ్రీ జైస్వాల్ ప్రకటించారు. అధికార కాంగ్రెస్ అభ్యర్థికి పోటీగా నిలిచి ఎన్నికైన శ్రీ శ్రీనివాసరావుగారిపైన గూడా క్రమశిక్షణచర్య తీసుకోబడుతుందనిగూడా ఆయన అన్నారు.

అధికార వ్యామోహమూ, పదవీ వ్యామోహమూ కల వ్యక్తులకు కాంగ్రెస్ పార్టీ శిక్షణనివ్వగలదని శ్రీ జైస్వాల్ ఉద్ఘాటించారు.

ఖైదీలకు రాష్ట్రపతి ప్రాణ భిక్ష

న్యూఢిల్లీ, జూలై 25

1956-57 మధ్యకాలంలో, మరణశిక్ష విధించబడిన 181 మంది ఖైదీలకు రాష్ట్రపతి ప్రాణ భిక్ష ప్రసాదించారు. 1957వ సంవత్సరంలో 61 మందికీ, 56లో 63 మందికీ, 55లో 45 మందికీ, రాష్ట్రపతి మరణ శిక్షలు రద్దు చేశారు.

ఐసెన్‌హోవర్ ప్రతిసూచన

(1వ పేజీ తరువాయి)

ప్రకటించారు.

ఇప్పటికూడా భద్రతామండలి శీఘ్రగతి సమావేశం జరగాలని "అంతర్జాతీయ పరిస్థితి" నమ్మకం లేదని ఐసెన్‌హోవర్ అన్నారు.

భద్రతామండలిలో సభ్యత్వం లేని భారత, అరబ్ దేశాలు శీఘ్రగతి సమావేశంలో పాల్గొనాలని కృశ్చేవ్ చేసిన సూచనను ప్రస్తావించి ఐసెన్‌హోవర్ పక్షులు కాని దేశాలు చర్చలలో ఎలా పాల్గొనాలో సమితి చార్టర్ లో పొందుపరచబడి ఉన్నదని, ఆ పద్ధతి అనుసరించాలని అన్నారు.

వచ్చే సోమవారంనాడు సమావేశం ప్రారంభం కావాలన్న సూచనకు సమాధానమిస్తూ ఈతేదీ "చాలాదగ్గరలో" ఉన్నదని ఆయన అన్నాడు.

శ్రీ సింగళ వెంకటరామ రెడ్డికి అస్వస్థత

హైదరాబాద్, జూలై 25

న్యాయయూర్తి శ్రీ జగన్మోహనరెడ్డి గారి తండ్రి శ్రీ సింగళ వెంకటరామ రెడ్డి గారు తీవ్రమైన కళ్లనొప్పి వ్యాధితో పడక పెట్టి ఉన్నారు. చాలా కాలం నుంచీ వారికి కళ్లనొప్పి ఉన్నప్పటికీ ఇప్పుడది తీవ్రరూపం దాల్చింది.

వాతావరణం

హైదరాబాద్, జూలై 25

ఆంధ్రప్రదేశ్ కోస్తా ప్రాంతంలో అక్కడక్కడ వర్షాలు పడినవి. ఇతర ప్రాంతాలలో వాతావరణం పొడిగానే ఉన్నది. రాళింగ పట్నంలో 1/3 సెంటీమీటర్ వర్షం కురిసినది. రాష్ట్రంలో అల్లా నెల్లూరులో అత్యధికంగా వర్షం పడినది-88 సెంటీమీటర్లు

రేపు సాయంకాలం వరకు వాతావరణ సూచన: తెలంగాణాలోను, ఉత్తర కోస్తా ప్రాంతంలోను ఉరుములు మెరుపులతో అక్కడక్కడ జల్లులు పడవచ్చు. మిగిలిన ప్రాంతాలలో వాతావరణం పొడిగానే ఉంటుంది.

జంట నగరాలలో వాతావరణం పొడిగానే ఉంటుంది

జంట నగరాలతో గత 24 గంటలలో ఉష్ణోగ్రత వివరాలు: గరిష్ఠ ఉష్ణోగ్రత: 80 డిగ్రీలు; కనిష్ఠ ఉష్ణోగ్రత 72 డిగ్రీలు; నేడు ఉదయం 8-30 గంటలకు 78 డిగ్రీలు.

ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు

హైదరాబాద్, జూలై 24

శ్రీ కె వైద్యనాథన్ రాజీనామా పంపిన ఖాళీలో, సికిందరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘాధ్యక్షులు శ్రీ టి. సాయిబాబుగారిని, హైదరాబాద్ ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల బోర్డు సభ్యుడిగా ప్రభుత్వం నియమించింది.

సోల్ ఏజెంట్లు: రాజా & కో, 83, వైనియప్ప నాయక్ వీధి, మద్రాసు-3

నేడే చూడండి! నేడే చూడండి!!

హృదయాలను కదిలించివేసే భావగర్భితమైన చిత్రం.....

మల్లిక (తమిళం)

(నాట్య సుందరి)

నటీనటులు: జెమినీ గణేశన్, పద్మిని, తంగవేలు, బాలయ్య

చిత్ర టాకీస్ సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

సోమవారం నాడు పగలు 2-30 లకు మ్యాటినీ గలదు

(Trupix) —నవయుగ రిలీజ్—

4 వ సంయుక్త వారం!



ఎమ్ ఏ వి పిక్చర్స్‌వారి

ముందడుగు

నటీనటులు: జగ్గయ్య, ఆర్. నాగేశ్వరరావు, కుటుంబరావు, బాలకృష్ణ, వై. వి. రావు, జానకి, గిరిజ, హేమలత, సీత

దర్శకత్వం: కృష్ణారావు సంగీతం: మహాదేవన్

సాగర్ హైదరాబాద్ — అలంకార్ సికిందరాబాద్

ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30

సోమవారంనాడు 2-30 గంటలకు ప్రత్యేక మ్యాటినీ గలదు

(CIMA) — రాజశ్రీ రిలీజ్ —

విజయవంతమైన 8 వ సంయుక్త వారం!

జుబరహోవారి

రాజనందిని

అంజలీదేవి, ఎన్. టి. రామారావు, జి. వరలక్ష్మి, గిరిజ, ఆర్. నాగేశ్వరరావు, గుమ్మడి, రాజనాల, కృష్ణకుమారి, రేలంగి

దీపక్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్

ఆటలసమయాలు: 2-15, 5.45, 9-30 — ఆటలసమయాలు: 2-30, 6-00, 9-30

సోమవారంనాడు దీపక్‌లో 2-15 గంటలకు, రాజేశ్వర్‌లో 2-30 గంటలకు మ్యాటినీ గలదు.

రామా (చౌదరి) వరంగల్

"రాజనందిని" పాటల రికార్డులు ఇప్పుడు అన్నిచోట్లరాయుకును.

(Cima) — నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్ —

అశేష ప్రజాదరణ పొందుచున్న అద్భుతమైన చిత్రం....నేడే చూచి ఆనందించండి

రూప్‌కళ పిక్చర్స్ సమర్పించు

* పర్వరిష్ *

నటీనటులు: రాజ్‌కపూర్, మాలాసిన్హా, నజీర్ హుసేన్, లలితాపవార్, కృష్ణకాంత్, షీలావాజ్, మహమూద్, రాధాకృష్ణ

నిర్మాత:	దర్శకత్వం:	సంగీతం:	పాటలు:	కళ:
మహిపత్ రాయ్‌షా	ఎస్. బెనర్జీ	దత్తారామ్	హస్రత్ జైపురి	కానూదేశాయ్

ప్యాలెస్—హైదరాబాద్ — అజంతా—సికిందరాబాద్

శని, ఆది, సోమవారాలలో 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 — శని, ఆది, సోమవారాలలో 3 ఆటలు: 3-30, 6-30, 9-30

రాబోయే మంగళవారం, బుధవారం, గురువారాలలో ప్యాలెస్‌లో మాత్రమే 3-30 గంటలకు మ్యాటినీ గలదు.

(Trupix) —మ్యూజికల్ ఫిల్మ్స్ రిలీజ్—